విజయభాను

44th వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 14-02-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 133 పేజీలు : 8 వెల : 1 రూపాయి

లోక్‌సభ మార్చి 8కి వాయిదా

దిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగమైన తొలి విడత లోక్‌సభ సమావేశాలు నేటితో ముగిశాయి. రెండో విడత సమావేశాలు మార్చి 8న ప్రారంభం కానున్నాయి. తొలి విడత సెషన్‌లో రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించగా.. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ -2021-22ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మార్చి 8న సాయంత్రం 4గంటలకు ప్రారంభం కానున్న రెండో విడత బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 8తో ముగియనున్నాయి.

కొవిడ్ నిబంధనల కారణంగా ఉభయ సభలను వేర్వేరు షిఫ్టుల్లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రాజ్యసభ నిన్ననే వాయిదా పడటంతో లోక్‌సభ ఈ రోజు ఉదయం 10గంటలకే ప్రారంభమైంది. ప్రస్తుత సమావేశాల్లో రాజ్యసభ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, లోక్‌సభ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యకలాపాలను కొనసాగిస్తూ వచ్చాయి.

మూడో దశ.. 579
పంచాయతీలు ఏకగ్రీవం

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నిమ్మగడ్డ రమేశ్‌కుమార్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మూడో దశ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 579 పంచాయతీలు ఏకగ్రీవం అయినట్లు ఎస్ఈసీ వెల్లడించారు. అంతేకాకుండా 11,732 వార్డులు సైతం ఏకగ్రీవం అయినట్లు చెప్పారు. ఏకగ్రీవ పంచాయతీలు మినహా మిగిలిన 2,640 పంచాయతీలకు ఈ నెల 17న ఎన్నికలు జరుగునున్నట్లు పేర్కొన్నారు. ఏకగ్రీవాలు పోనూ మూడో దశలో 7,756 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నట్లు

[తరువాయి 2లో..

ఏపీ పంచాయతీ
ముగిసిన రెండో దశ పోలింగ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ ఎన్నికల రెండో దశ పోలింగ్ ముగిసింది. రెండో దశ పోలింగ్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 18 రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 167 మండలాల్లో పోలింగ్ జరిగింది. వాటిలో 2,786 సర్పంచ్ స్థానాలు, 20,817 వార్డు స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. పలుచోట్ల తెదేపా, వైకాపా వర్గీయుల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. అలాంటి చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ కొనసాగింది. మొదటి దశలో మాదిరిగానే రెండో దశలోనూ ఓటర్లు ఓటు

[తరువాయి 2లో..

సామాన్యులే మా మిత్రులు..
లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

దిల్లీ: సంపన్నులు, ఆశ్రిత పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్రం బడ్జెట్ తీసుకొచ్చిందని విపక్షాలు చేస్తున్న ఆరోపణలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గట్టిగా బదులిచ్చారు. తమకు మిత్రులంటే ఈ దేశ సామాన్య ప్రజలేనని, వారికోసమే బడ్జెట్ రూపొందిం చామని తెలిపారు. బడ్జెట్‌పై లోక్‌సభలో జరిగిన చర్చకు శనివారం ఆమె సమాధాన మిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, విపక్ష పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బడ్జెట్‌పై ప్రతిపక్షాలు కావాలనే దుష్ప్ర చారం చేస్తున్నాయని మండి పడ్డారు.

ఆత్మనిర్భర్ భారత్‌కు బడ్జెట్ బాటలు

2021-22 ఆర్థిక సంవత్స రానికి ప్రకటించిన కేంద్ర బడ్జెట్.. భారత్ ఆత్మనిర్భర్‌గా అవతరించేందుకు బాటలు వేస్తోందని ఆర్థిక మంత్రి తెలిపారు. కరోనా మహమ్మారి సవాళ్లు ఎదురైనప్పటికీ ప్రభుత్వం వెనకడుగు వేయలేదని, దీర్ఘకాలం కోసం పెట్టుకున్న లక్ష్యాలను సాధించేందుకు అనేక సంస్కరణలు తీసుకొచ్చామని

[తరువాయి 2లో..

బస్సు ప్రమాద యాత్రికులకు ప్రత్యేక వైద్యం
ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని

విశాఖపట్నం : అరకు ఘాట్ రోడ్ లో ఆయుధ మలుపు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన వారికి కింగ్ జార్జ్ ఆసుపత్రి లో ప్రత్యేక వైద్యం అందించాలని ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన టూరిజం శాఖ మంత్రి మొత్తం శెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ లతో కలిసి కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. గాయపడిన వారందరి వద్దకు వెళ్లి ప్రమాద వివరాలను, వారికి అందుతున్న చికిత్సలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టరు, కేజీహెచ్ సూపరింటెండెంట్ ఇతర వైద్య అధికారులతో మంత్రులు సమావేశమయ్యారు. 27 మంది యాత్రీకుల లో నలుగురు మరణించగా 23 మంది కింగ్ జార్జి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారని అధికారులు మంత్రులకు

[తరువాయి 2లో..

గీతం లో ఐకాస్ జాతీయ సమావేశాలు ప్రారంభం
ముఖ్య అతిథిగా హాజరైన గోవా ఛీఫ్ సెక్రటరీ

విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా రెండు రోజుల పాటు జరిగే ఇండియన్ కౌన్సిల్ ఫర్ ఆస్ట్రలాజికల్ సైన్స్ (ఐకాస్)జాతీయ సమావేశాలను శనివారం గోవా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరిమళ్ రాయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది ప్రపంచం అంతటా యుద్ధ వాతావరణాన్ని తలపించిందని ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలడంతో పాటు పరిశ్రమల నుంచి పాఠశాలలకు వెళ్ళే పిల్లల వరకు ప్రతి ఒక్కరు నష్టపోయారని ఈ అవాంఛనీయ పరిస్థితికి గల కారణాలను జ్యోతిష నిపుణులు విశ్లేషించాలన్నారు. కంప్యూటర్ యుగంలో కూడా ప్రాచీన భారతీయ శాస్త్రాలకు విలువ ఉందన్నారు. ఆన్ లైట్కన్ చదువుల ద్వారా లభించే విద్యకు తరగతి గదిలో ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకునే విద్యకు చాలా వైరుధ్యం ఉందన్నారు. భారతీయ వేద విజ్ఞానం రుషులకు ఏవిధంగా అందింది అనేది నేటికి ప్రశ్నగానే మిగిలిందన్నారు. వేదాలలో ఉన్న విలువైన విషయాలను పరస్పర చర్చలు, విశ్లేషణల ద్వారా సమాజానికి ఉపయోగ పడేవిధంగా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రహ కూటములు ఏవిధంగా పనిచేసినా 2021 సంవత్సరం భారతదేశానికి తిరుగులేని విధంగా ఉండబోతున్నదని జోస్యం చెప్పారు. జ్యోతిష శాస్త్రం ద్వారా సరైన సమాచారాన్ని ఆలోచించే విధంగా ప్రజలకు చెప్పాలని నమ్మకంతో వచ్చిన వారిని ఆందోళనకు గురిచేయకుండా నమ్మకంతో తిరిగి వెళ్ళేలా జాగ్రత్త వహించాలన్నారు. ఐకాస్ జాతీయ అధ్యక్షుడు ఎబిశుక్లా మాట్లాడుతూ సంస్కృతం నేర్చుకోకుండా జ్యోతిషం చెప్పడం సరికాదన్నారు. ఐకాస్ ద్వారా నాడీజోశస్యం హిందీ, ఇంగ్లీషు బాషలలోకి అనువది స్తున్నామని అలాగే వేదాలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని వెల్లడించారు. భగవద్గీతతో పాటు ఉపనిషత్తులను, పురష సూక్తం లోని అంశాలపై పరిశోధనలు జరగాలన్నారు. కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్. శ్రీభరత్ పాల్గొని ప్రసంగిస్తూ గాంధీ మార్గం అహింస, సత్యశోధన ప్రతి రంగానికి అవసరమన్నారు. గీతం విద్యాసంస్థ గాంధీ మార్గంలో మానవ వనరు లను తీర్చి దిద్దుతోందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వివిధ మధింపు ఉండాలన్నారు. చిన్నారి బాలలలో స్వేచ్ఛగా చదువుకోవాలనే భావన పెంచడానికి గీతం కు అనుబంధంగా స్వేచ్ఛ పాఠశాలను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యుడు ఉదయ భాస్కరరెడ్డి మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞాన పరిధి విస్తరిస్తోందని జ్యోతిష శాస్తంలోని అంశాలను తేలికగా కొట్టి పారేయలేమన్నారు. ఐకాస్ కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్స్ గా వ్యవహరిస్తున్న డాక్టర్ ఎమ్. ఆంజనేయులు మాట్లాడుతూ జ్యోతిషం, వాస్తు శాస్తాలపై నిర్వహిస్తున్న కోర్సులకు జాతీయ స్థాన్లలో విశేష స్పందన లభిస్తోందన్నారు.

ఐకాస్ విశాఖ శాఖ అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమావేశాలలో భాగంగా మెడికల్ ఆస్టాలజీ, పంచాంగం ప్రాధాన్యత, జ్యోతిష శాస్తంలో ఖగోళ విజ్ఞానికి గల ప్రాధాన్యత,వాస్తు శాస్త్ర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. గీతం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, ఆంధ్ర యూనివర్శిటీ ప్రొఫెసర్ టిబిరెడ్డి, గ్రంధాలయ అధికారి షేక్ బిస్మిల్లా, దేశంలోని వివిధ రాష్టాలకు చెందిన ఐకాస్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

23న జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీలు

- అండర్ 14,17,19 విభాగాలలో పోటీలు - అదే రోజున రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకి ఎంపికలు

శ్రీకాకుళం : జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలోని టౌన్ హాల్ వేదికగా ఈ నెల 23న జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీలను నిర్వహించనున్నట్లుగా జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వైశ్యరాజు మోహన్ తెలిపారు. అండర్ 14,అండర్ 17 అండర్ 19 విభాగాలలో బాల, బాలికలకు వేర్వేరుగా ఈ పోటీలను నిర్వహించనున్నట్లుగా పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనదలచే బాలబాలికలు ముందుగా పేర్లను నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా ఎన్ ఐ ఎస్ కోచ్ జోగిపాటి వంశీ వ్యవహరిస్తారని తెలిపారు. ఈ నెల 21 వ తేది సాయంత్రంలోగా అర్హులైన క్రీడా కారులు.. పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలియజేసారు. పేర్లను నమోదు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 23న ఉదయం 7.30 గంటలకు నేరుగా టౌన్ హాల్ వద్దకు ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికేట్, రెండు ఫోటోలను తీసుకుని హాజరు కావాలని తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను ఈ నెల 27,28, మార్చి 1,2వ తేదిల్లో జరుగనున్న రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు. ఇతర వివరాల కోసం 7660874844 , 8897567779 సెల్ నంబర్లలో సంప్రదించాల్సిందిగా వైశ్యరాజు మోహన్ కోరారు.

జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే అండర్ 14 సబ్ జూనియర్ అభ్యర్థులు పుట్టిన తేది 1/1/2008 - 1/1/2010 మధ్య ఉండాలన్నారు. అలాగే జూనియర్ అండర్ 17 విభాగంలో క్రీడాకారుల పుట్టిన తేది 1/1/2002 -1/1/2007 మధ్య ఉండాలని తెలిపారు. అలాగే సీనియర్ విభాగంలో విద్యార్థుల డేట్ ఆఫ్ బర్త్ 1/1/2000- 1/1/2006 మధ్య ఉండా లని వివరించారు. సీనియర్ విభాగంలో పాల్గొనే వారు ఖచ్చితంగా అంతకుముందు సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జూనియర్, లేదా సీనియర్ విభాగాలలో పోటీ చేసే వారై ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

ప్రశాంతంగా రెండో విడత ఎన్నికలు

జిల్లా కలెక్టర్ జె.నివాస్

శ్రీకాకుళం : జిల్లాలోని ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి, సోంపేట, పలాస, వజ్రపు కొత్తూరు, మందస, రాజాం, సంతకవిటి, వంగర మండలాల్లో శనివారం జరిగిన రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ జె.నివాస్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్ధార్తో కలిసి గ్రామ పంచాయతీ ఎన్నికలను స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం పలాస మండలం పెదంచల , వజ్రపు కొత్తూరు మండలం గోవిందపురం, కవిటి మండలం మాణిక్యపురం గ్రామాలతో పాటు పలు మండలాలను ఎస్.పి అమిత్ బర్ధార్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 236 గ్రామ పంచాయితీలకు, 2,448 వార్డులకు ఎన్నికలు జరిగాయని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో ఓటర్లు వచ్చి తమ ఓటును వినియోగించుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పలాస మండలం బొడ్డపాడులో నూతన దంపతులైన తామాడ రమేష్, సింధు తమ ఓటును వేసి ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల యువతకు ఆదర్శప్రాయంగా నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో కోవిడ్ జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని, ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లకు థర్మల్ చెకప్ తో పాటు చేతులకి శానిటైజర్ చేయడం జరిగిందని అన్నారు. తొలి విడత మాదిరిగానే రెండవ విడతలో కూడా జిల్లా అధికారులను, పోలీసు సిబ్బందిని ఎక్కడికక్కడ అప్రమత్తం చేయడంతో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని తెలిపారు. మధ్యాహ్నం 3.30గం.ల వరకు జరిగిన పోలింగులో 72.87 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు.

రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో

72.87 శాతం పోలింగ్ నమోదు

శ్రీకాకుళం : జిల్లాలోని ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి, సోంపేట, పలాస, వజ్రపు కొత్తూరు, మందస, రాజాం, సంతకవిటి, వంగర మండలాల్లో రెండవ దశ పంచాయతీ ఎన్నికలు ముగిసాయి. 10 మండలాల్లో మొత్తం 72.87 శాతం పోలింగ్ నమోదు అయింది.

ఇచ్ఛాపురం, పలాస, రాజాం నియోజకవర్గాలలోని 10 మండలాల్లో మొత్తం 278 పంచాయతీలకు గాను 41 పంచాయతీలు ఏకగ్రీవం కాగా 236 పంచాయతీ స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 611 మంది అభ్యర్థులు సర్పంచ్ స్థానాల బరిలో నిలిచారు. అదేవిధంగా 2716 వార్డులకు గాను 1240 వార్డులు ఏకగ్రీవం కాగా, 28 వార్డులలో నామినేషన్లు దాఖలు కాలేదు. మొత్తం 1448 వార్డులలో ఎన్నికలు జరుగగా మొత్తం 3049 మంది అభ్యర్థులు వార్డు మెంబరు పోటీల్లో పాల్గొన్న సంగతి విదితమే. శనివారం ఉదయం 06.30గం.ల నుండి మధ్యాహ్నం 03.30గం.ల వరకు జరిగిన ఈ ఎన్నికల్లో ఇచ్ఛాపురం మండలంలో 65.45 శాతం, కంచిలి మండలంలో 74.51 శాతం, కవిటిలో 67.98 శాతం , సోంపేట మండలంలో 67.63, పలాసలో 75.82 శాతం, వజ్రపు కొత్తూరు మండలంలో 67.44 శాతం, మందస మండలంలో 74.18 శాతం, రాజాం మండలంలో 83.00 శాతం, సంతకవిటి మండలంలో 82.71 శాతం, వంగర మండలంలో 80.02 శాతం వెరశి 72.87 శాతం పోలింగ్ నమోదు అయింది.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అపేందుకు అన్ని రాజకీయ పార్టీలు పోరాటాలు విస్తృతం చేయాలి

విశాఖపట్నం : 13 మంది ప్రధానమంత్రి లు పరిపాలించిన మన దేశం లో వాజపేయి 17 బారి పరిశ్రమ లు తెచ్చి 7 పరిశ్రమ లకు స్వస్తి చెప్పారు,మన్మోహన్ సింగ్ 23 భారీ పరిశ్రమ లు తెచ్చి 3 స్వస్తి చెప్పారు. మోడీ 16 పరిశ్రమ లకు స్వస్తి చెప్పారు. నేటికి 279000 కోట్లు డిసినివేస్ట్మెంట్ . స్థానిక బి.జె.పి. నాయకులు కూడా పోరాటంలో భాగము అవ్వాలి. జాతీయ అభివృద్ధితో పాటు ప్రాంతీయ అభివృద్ధిమీద కూడా కేంద్రప్రభుత్వం ముఖ్యంగా బి.జె.పి. నాయకత్వం దృష్టి పెట్టాలి. 1981 తరువాత ఉత్తరాంధ్ర ప్రాంతానికి స్టీల్ ప్లాంట్ ఒక్కటి తప్పించి మరి ఏ భారీ ప్రాజక్టు రాలేదు. అదికూడా ఉద్యమాలతో, త్యాగాలతో సాధించుకున్నదే. మరి పరిపాలనలో ఉన్నవారు ఇప్పటివరకు ఈ ప్రాంత యువత అభివృద్ధికి, ఉద్యోగ ఉపాదికి ఏ రకమైన అభివృద్ధి భాటను ఇప్పటివరకు వెయ్యలేదన్న విషయం గుర్తు చేస్తున్నాం. ఉత్తరాంధ్రుల ఆకలి కేకలు అర్థం చేసుకోవాలి. గత వాజపాయి ప్రభుత్వంలో ఈక్విటీ విధానంలో 9,000 కోట్లు ప్రకటించారు. అదే విధంగా ఇప్పటి అప్పుల బాధనుండి స్టీల్ ప్లాంట్ ని బయటకి తెచ్చి నిష్ణాతులు చెప్పినట్టు విశాఖ ఉక్కు, సెయిల్, ఎన్ఎమ్ఆర్ డి ఎ మూడిటిని ఒకటిగా విలీనం చేసినట్లయితే గణులు, ఫ్రొడక్షన్, మార్కటింగ్ ఉన్న సంస్థగా ఎప్పటికీ ప్రభుత్వంలోనే నడపవచ్చు అని ఎ.యు. విద్యార్థినాయకుడు ఎ.పి. నిరుద్యోగ జె..ఎ.సి. రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్ అన్నారు. ప్లాంట్ ఏర్పడి 40 సంవత్సరములు అయినప్పటికి 7,800 మంది ఆర్ కార్డ్ నిరుద్యోగులు ఇప్పటికి ఉద్యోగాలు లేక నిరుద్యోగంతో అలవటిస్తున్న విషయం కేంద్రానికి తెలియజేయాలి అని విద్యార్థులతో స్థానిక రామాటాకీస్ వద్ద నిరసన బాట పట్టారు. ఈ కార్యక్రమంలో ఎ.యు. విద్యార్థి నాయకులు సమయం హేమంత్ కుమార్, ముదిలి సంతోష్, సనపల తిరుపతి రావు,కళ్యాణ్, గాంధి, శేఖర్, ఆర్.వి. లక్ష్మి, ధర్మరాజు, నాయుడు, పి.మురళి విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ ఆపేంతవరకు ప్రతి విద్యార్థిని, నిరుద్యోగికి, యువతకు ప్రతి జిల్లా తిరిగి అవగాహన కల్పిస్తామని ఎ.యు. విద్యార్థి నాయకుడు సమయం హేమంత్ కుమార్ అన్నారు.

అరుకు ఘాట్ రోడ్లో జరిగినటువంటి బస్సు ప్రమాద బాధితులను శనివారం కేజీహెచ్ లో పరామర్శిస్తున్న ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మరియు ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ విజయ్‌బాబు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పారాటానికి మద్దత్తుగా బి.వి.రఘువులుఈ నెల 15న రాక

విశాఖపట్నం : స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలో జరుగుతున్న పోరాటానికి మద్దత్తు తెలియజేయడానికి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు కా॥ బి.వి.రాఘువులు ఫిబ్రవరి 15న విశాఖ రానున్నారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల్లో భాగంగా స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తుంది. దీనిని వ్యతిరేకిస్తూ విశాఖలో జరుగుతున్న పోరాటానికి మద్దతుగా ఫిబ్రవరి 15వ తేదీన రాఘువులుగారు విశాఖ రానున్నారు. స్టీల్ ప్లాంట్ గేట్ వద్ద విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో ఉదయం 8.30 గం॥లకు పాల్గొనున్నారు. ఈ కార్యక్రమానికి కార్మికులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

మొదటి పేజీ తరువాయి

బస్సు ప్రమాద యాత్రికులకు ప్రత్యేక వైద్యం

తెలియజేశారు. వీరిలో ఐదుగురి కి ప్రత్యేక చికిత్స అవసరం కాగా వారిలో ముగ్గురికి ఆపరేషన్ చేయవలసి వస్తుందని, స్వల్ప గాయాలతో ఉన్న 18 మందికి చికిత్స చేయడం జరిగిందని చెప్పారు. మంత్రి ఆళ్ల నాని మాట్లాడుతూ యాత్రికులంతా హైదరాబాద్ నుండి విశాఖపట్నం జిల్లా వచ్చిన అతిథులని, వారికి అవసరమైన చికిత్సలను అందించి, సౌకర్యాలను కూడా కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వారినందరినీ స్పెషల్ రూమ్ లలో ఉంచి ప్రత్యేకమైన చికిత్స అందించాలన్నారు. పుష్టికరమైన ఆహారం, శ్రేష్టమైన మందులు ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైన శస్త్రచికిత్సలు చేయాలన్నారు. చికిత్సలు అందించేందుకు వైద్య నిపుణులతో న్యూరో, ఆర్థోపెటిక్, ప్లాస్టిక్ సర్జరీ మూడు బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. చంద్ర కళ అనే ఆమె పరిస్థితిపై వైద్యులు వివరిస్తూ 48 గంటలు పరిశీలనలో ఉంచి

తరువాత బ్రెయిన్ సర్జరీ చేస్తామని తెలిపారు. పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రమాదానికి గురైన యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారిని పూర్తి ఆరోగ్యంగా చేసి హైదరాబాద్ పంపించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పర్యాటకశాఖ క్యాంటీన్ నుండి అవసరమైన పౌష్టికాహారం, పాలు మొదలైనవన్నీ సరఫరా చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ మంత్రులు ఆదేశించిన విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని, వేగంగా అమలయ్యే విధంగా చూడాలని ఆర్డిఓ, పర్యాటకశాఖ ఆర్.డి. లను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వి. సుధాకర్,కే జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.మైథిలి, విమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ సత్యవరప్రసాద్, డాక్టర్ శివానంద్, ఆర్డీవో కె. పెంచల కిషోర్, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రాంప్రసాద్, హైదరాబాదు నుండి వచ్చిన ఆర్థిఓ, ఇతర వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఏపీ పంచాయతీ ముగిసిన రెండో దశ పోలింగ్

వేసేందుకు పోటెత్తారు. రెండో దశ ఎన్నికల్లో 81.67 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ ప్రకటించిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లోని 167 మండలాల పరిధిలోని 3,328 గ్రామ పంచాయతీల్లో రెండో దశ ఎన్నికలకు ఎస్ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో అన్ని జిల్లాల్లో కలిపి 539 పంచాయతీలు ఏకగ్రీవాలు అయినట్లు ఎస్ఈసీ వెల్లడించారు. ఏకగ్రీవాలు పోగా మిగతా 2,786 పంచాయతీల్లో ఇవాళ పోలింగ్ జరిగింది.

మూడో దశ.. 579 పంచాయతీలు ఏకగ్రీవం

ఎస్ఈసీ తెలిపారు. రెండో దశలో అన్ని జిల్లాల్లో కలిపి 539 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. అయితే రెండో విడతతో పోల్చితే మూడో దశలో ఏకగ్రీవాల సంఖ్య ఎక్కువగా ఉండడం గమనార్హం.

సామాన్యులే మా మిత్రులు..

చెప్పారు. ఈ సంస్కరణలతో భారత మరింత ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని తెలిపారు.

మా ప్రభుత్వం ప్రజల కోసమే..

"ఆశ్రిత పెట్టుబడిదారుల కోసమే బడ్జెట్ తెచ్చామని విపక్షాలు అంటున్నాయి. కానీ మా ప్రభుత్వం సంపన్నుల కోసం పనిచేయట్లేదు.. మాకు మిత్రులంటే ఈ దేశ సామాన్య ప్రజలే. వారి కోసమే ప్రధాని మోదీ ప్రభుత్వం పనిచేస్తుంది" అని ఆర్థిక మంత్రి విపక్షాలపై విరుచుకుపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చామని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.73వేల కోట్లు కేటాయించామని తెలిపారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో ఈ సారి ఆరోగ్యరంగానికి అధిక ప్రాధాన్యం కల్పించామని నిర్మలా సీతారామన్ చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా తెలిపిందని అన్నారు.

దేశీయ వ్యాపార నైపుణ్యాలు, భారత యువతపై తమకు అపారమైన నమ్మకముందని ఆర్థిక మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. వారికోసం ఎన్నో సంస్కరణలు చేపట్టామని చెప్పారు. బడ్జెట్, రైతుల ఇలా అనేక అంశాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుడు కథనాలు సృష్టిస్తూ ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు.

నేడు ట్రస్ట్ ఆసుపత్రి నూతన ప్రాంగణం ప్రారంభం

కాకినాడ : నవ్యాంధ్రలోనే అధునాతన వైద్య సేవలకు అగ్రగామిగా కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ నిలిచిందని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై. కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. సర్పవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ట్రస్ట్ ఆసుపత్రి ఆదివారం ప్రముఖులసమక్షంలో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా గుండె గ్యాస్ట్రో ఎంట్రాలజీ, పీడియాట్రిక్, కార్డియాలజీ వైద్య సేవలో అధునాతన సాంకేతికతను ట్రస్ట్ హాస్పిటల్స్ అందుపుచ్చుకుందని ఆయన తెలిపారు.ఒక్క క్యాన్సర్ వ్యాధికి తప్ప మిగతా అన్నివ్యాధులకు నూతన ఆసుపత్రి నందు వైద్యం అందించబడుతుందని, ప్రముఖ వైద్యులతో 2010లో సర్పవరం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన తమ ఆసుపత్రి నందు 25కిడ్నీ మార్పిడి, 10వేల యాంజియోప్లాస్టి వైద్యసేవలు,3వేల బైపాస్ సర్జరీలు చేసినట్లు డాక్టర్ వై కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు.200 పడకల గదులతో సువిశాల మైదానంలో ఆసుపత్రి నిర్మాణం జరిగిందని ఇందులో 70 పడకల కేవలం ఐసీయూకు కేటాయించామని,నూతన ఆసుపత్రి నందు కూడా 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని,అత్యంత ఆధునిక సదుపాయాలు,ఉన్నత స్థాయి సాంకేతిక పరికరాలతో నూతన ఆస్పత్రిని ప్రారంభించిన జరుగుతుందని ట్రస్ట్ టీం సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్నమన్నారు.అత్యవసర పరిస్థితుల్లో24గంటలు వివిధ విభాగాల్లో తమ వైద్యులు, సిబ్బంది రోగుల ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం పరిశ్రమించడం ద్వారా తమ హాస్పిటల్ కు మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదు

విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరణ చేస్తే ఉత్తరాంధ్ర ప్రజల తడాఖా చూపిస్తామని పీసీసీ అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వజ్జపర్తి శ్రీనివాస్ పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, నిర్వాసితులకు న్యాయం చేయాలంటూ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు చేపట్టిన నిరాహార దీక్షకు వజ్జపర్తి శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు ఆశా దీపమైనా ఫ్యాక్టరీని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలను తక్షణమే ఆపాలన్నారు. లేనిచో ఉత్తరాంధ్ర ప్రజల ఆగ్రహజ్వాలలో దహించుకు పోతారని హెచ్చరించారు. ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వే జోన్ వంటి ప్రధానమైన డిమాండ్లను పక్కనపెట్టి విశాఖకు ఇంకా తీరని అన్యాయం చేసేందుకు సిద్ధపడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలోనే తగిన మూల్యం చెల్లించక తప్పదని వజ్జ పర్తి శ్రీనివాసరావు ఈ సందర్భంగా దుయ్యబట్టారు. పరిపాలన చేతకాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉన్న సమస్యలను తీర్చకుండా మరో సమస్యను ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమని ఈ సందర్భంగా వజ్జ పర్తి శ్రీనివాస్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తోబే దేశ అభివృద్ధి సాధ్యమని, అన్ని వర్గాల ప్రజలకు ఆకట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి సాటి ఏ పార్టీ రాదన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ ను సాధించుకోవడంలో ఉత్తరాంధ్ర ప్రజల కృషిని కొనియాడారు. ఎందరో ఉత్తరాంధ్ర ప్రజల ప్రాణ త్యాగాలకు ప్రతీక గా స్టీల్ ప్లాంట్ నిలిచిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీతి మాలిన చర్యలను మానుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని వజ్జ పర్తి శ్రీనివాస రావు హెచ్చరించారు.

అయోధ్య రామమందిరం నిర్మాణానికి

ప్రతి ఒక్కరూ సహకరించాలి

- అయోధ్య రామమందిరం నిర్మాణానికి రూ.10వేలు విరాళం అందజేసిన వి.ప్రసాద్

మాధవధార : అయోధ్య రామమందిరం నిర్మాణానికి విశాఖ ఉత్తర నియోజకవర్గ 50వ వార్డు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ 10వేలు రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శనివారం నాడు స్థానిక 50వ వార్డు వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆ మొత్తాన్ని వార్డు నాయకులు సమక్షంలో ఉత్తరాంధ్ర జాగృతి ప్రముఖ్ అన్నే.నాగేశ్వరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య రామ మందిర నిర్మాణానికి విరాళం అందజేయడం అదృష్టంగా భావిస్తు న్నట్లు తెలియజేశారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న అయోధ్య రామమందిర నిర్మాణానికి విరాళం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అయోధ్య రామమందిర నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతు సాయం చేయవచ్చని తెలిపారు. 50వ వార్డ్ కార్యాలయంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తమ వంతు విరా ళాలు అందజేశారు. ఈ కార్య క్రమం లో వార్డు వైసీపీ నాయ కులు పైడి.ప్రతాప్ స్వామి, శ్రీకాంత్, పప్పల శ్రీను, నంబాళ్ల రమణ మూర్తి, నాయుడు, ధవళ నారాయణరావు, రమేష్, ఆర్.ఎస్.ఎస్ సభ్యులు త్రినాధ్, మూల అప్పారావు, కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

58వ వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యం

ములగాడ :వార్డ్ లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగు తున్నట్లు 58వార్డ్ తెదేపా ప్రధాన కార్యదర్శి పోతాబత్తుల శ్రీనివాస రావు తెలిపారు. శనివారం 58వ వార్డు శ్రీహరి పురం గులల్లాపాలెం లో హెచ్ పి సి ఎల్ గోడకు ఆనుకోని ఉన్న గెడ్డలో పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు. దీని వలన ప్రజలు అనేక ఇబ్బం దులు ఎదుర్కొం టున్నారని,అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు వార్డ్ అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పలపాల వర్మ, వాతాడ రాం బాబు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు నంది జాతీయ విశిష్ట అవార్డు పురస్కారానికి ఎంపికైన చెల్లుబోయిన నాగేశ్వరరావు

విశాఖపట్నం : గురు రత్నా చెల్లుబోయిన నాగేశ్వరరావు డ్.ఎం.ఓ. క్యాంప్ ఆఫీసులో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న నాగేశ్వరరావుకు తెలుగు నంది జాతీయ విశిష్ట అవార్డు పురస్కారానికి ఎంపికయ్యారు.ఈ మేరకు విశాఖపట్నం జిల్లా మలేరియా ఆఫీసర్ వై.మని నాగేశ్వరరావు అభినందించారు. క్రీడల్లో చేస్తున్న సేవకు గాను తెలుగు నంది జాతీయ విశిష్ట పురస్కారం కి ఎంపికైనట్లు తెలిపారు.

ప్రధానిని కలుస్తాం....

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను నిలుపుదల చేస్తాం

- అవసరమైతే కార్మిక సంఘాలను , నేతలను ఢిల్లీ తీసుకువెళ్లి తేల్చుకుంటాం

- రిలే నిరాహార దీక్షలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

గాజువాక: త్వరలో భారత ప్రధాని మోదీ అపాయింట్మెంట్ తీసుకుని ఆయన్ని కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను నిలుపు దల చేయమని కోరుతామని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన ఈమేరకు సంఘీ భావం తెలిపారు. నేరుగా విశాఖ ఎయిర్పోర్ట్ నుంచి దీక్షా శిబిరానికి వెళ్లిన ఆయన వారితో మాట్లాడారు . ఢిల్లీ లో తక్కిన ఎంపీలతో కలిసి అమిత్ షా ,ధర్మేంద్ర ప్రధాన్, నిర్మలా సీతారామన్ ని కలిసి వారి దృష్టిలో ఈ విష యాన్ని ఉంచామన్నారు. స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల హక్కు అన్న విషయాన్ని బల్ల గుద్ది చెప్పామన్నారు.

ఈ క్రమంలో ప్రధానమంత్రిని కలిసేందుకు సన్నద్ధ మవుతున్నామని వారికి చెప్పారు. అవసర మైతే కార్మిక సంఘాల నేతలను ఢిల్లీ గడప తొక్కించి విశాఖ సెగ దేశ రాజధానికి తాకిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంటు నిర్వాసితులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ మాధవ్ కి వినతి

గాజువాక: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో, స్వర్గీయ అమృతరావు దీక్ష తో 32 మంది ప్రాణత్యాగ ఫలితమే విశాఖ ఉక్కు కర్మాగారమని, వారి త్యాగం వృధా కాకుండా, నిర్వాసితులకు న్యాయం చేసే భాద్యత బీజేపి తీసుకోవాలని కోరుతూ బీజేపి గాజువాక కోఆర్డినేటర్ కరణంరెడ్డి. నరసింగ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, బీజేపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శ్రీ పి.వి.ఎన్ మాధవ్ కి వినతిపత్రం అందజేసారు. దీనిపై ఎమ్మెల్సీ మాధవ్ సానుకూలంగా స్పందించారని, ఈ విషయం డిల్లీ పెద్దల దృష్టికి తీసుకొని వెళ్లి , ప్రతి నిర్వాసితునికి ఉద్యోగం వచ్చే విదంగా కృషి చేస్తామని అన్నారని తెలిపారు. యాజ మాన్య లోపం వలన విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల్లో కూరికిపోయిందని,దేశ ప్రదాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 6 యేల్లుగా దేశ ప్రగతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజల కోరిక మేరకు అందరికీ ఆమోద యోగ్యమైన నిర్ణయం కేంద్రం నుండి వస్తుందన్న ఆశాభావాన్ని ఎమ్మెల్సీ మాధవ్ వ్యక్తంచేసారని చెప్పారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు మద్దతుగా బీజేపి పోరాడుతుందని, రాష్ట్ర స్థాయి నాయకులకు ప్రజలకు సెంటు మెంటుని తెలియజేసామని, త్వరలో డిల్లీకి నిర్వాసితుల నాయకులను తీసుకొని వెళ్లి వారికి న్యాయం చేకూరేలా చేయగల పార్టీ ఒక్క బీజేపి మాత్రమేనని కె ఎన్ ఆర్ చెప్పారు. ప్రతి పక్షాలు బీజేపి పై దేశ ప్రదాని మోదీ పై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని కోరారు. కేంద్ర నీతిఅయోగ్ ప్రతిపాదన మేరకు ప్రకటించిన వెంటనే ఎమ్మెల్సీ మాదవ్ డిల్లీ వెళ్లి కేంద్రమంత్రులను కలసి వినతిపత్రం ద్వారా పునరాలోచన చేయాలని కోరినందుకు దన్యవాదాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు గూటూరు. శంకరరావు, నాగేశ్వరరావు, రాష్ట్ర స్తాయి నాయకులు బాటా. శ్రీనువాస్, కార్పొరేటర్ అభ్యర్థులు సిరసపల్లి. నూకరాజు, సోంబాబు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జిలకర్ర.భువనేశ్వరి,జిల్లా కార్యదర్శి వర్రి.లలిత,86వ వార్డు మహిళామోర్చా నాయకురాలు బొండా.శ్రీదేవి, ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బెండా.యల్లాజీ, 86వ వార్డు అధ్యక్షులు రమనరావు, ఉపాధ్యక్షులు కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికి

సంక్షేమ పథకాలు

సర్పంచ్ విమలకుమారి వెంకునాయుడు

అచ్యుతాపురం : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు సహ కారంతో అర్హులైన వారందరికి అందిస్తామని సర్పంచ్ కూండ్రపు విమలకుమారి వెంకునాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం సర్పంచ్ గా వి కె వెంకునాయుడు పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచా యతీ అభివృద్దికి ప్రతి ఒక్కరు భాగస్వాములై కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమ్మాజీ , నాయకులు దాసరి లక్ష్మణరావు , వార్డు మెంబర్లు , వాలంటీర్లు తదితరులు ఉన్నారు.

రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

- గీతం విద్యా సంస్థల అధినేత శ్రీ భరత్

ములగాడ: రక్త దానం చేసి ప్రాణ దాతలుగా మారాలని, రక్త దానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెదేపా నాయ కులు, గీతం విద్యా సంస్థల అధినేత శ్రీ భరత్ పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీ61వ వార్డు మల్కాపురం నగరాల వీధిలో కీ.శే. సత్యాల యల్లయ్యమ్మ సవంత్స రీకం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్నవారికి రక్తం ఎంతో అవసరమని, దీని కొరత తీర్చేందుకు ప్రతి ఒక్కరూ రక్తం దానం చేయాలని కోరారు. తెదేపా నాయకులు ములం పాక అప్పారావు,వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి ములంపాక నాగవేణి మాట్లాడుతూ సేవాసంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. వార్డ్ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అన్నివిధాలుగా కృషి చేస్తున్నా మని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహేష్, శ్రీను, అనంత్, భాను, రమేష్, మరుపల్లి నూక రాజు, సింగుపల్లి వెంకట రమణ, తేదేపా నాయకులు తెదేపా జిల్లా కార్యదర్శి కాకి పాలిరెడ్డి,ఆది, స్థానిక ప్రజలు తదితరులు హాజరయ్యారు.

సింహాద్రి నాధున్ని దర్శించుకున్న

రాష్ట్ర మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి వర్యులకు అధికారులు స్వాగతం పలుకగా అనంతరం కప్పస్తంభం ఆలింగనం చేసుకొన్న మంత్రి వర్యులకు ప్రేత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా ఆలయ అధి కారులు.. తీర్థ ప్రసాదా లను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ 98 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఎర్ర వరం బాబు దాసరి కనకరాజు ఇతర వైసీపీ నాయ కులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మరొక్కసారి అవకాశము ఇవ్వండి

- గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తా...

- ముత్యాలమ్మపాలెం సర్పంచ్ అభ్యర్థి బొంది ధనలక్ష్మి

పరవాడ : స్థానిక పంచాయితీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ముత్యాలమ్మపాలెం పంచాయితీని మరింత అభివృద్ధిచేస్తాను అని ముత్యాలమ్మపాలెం వైసీపీ సర్పంచ్ అభ్యర్థి బొంది ధనలక్ష్మి తెలిపారు. శనివారము అమె ఇంటింటికి వెళ్ళి తమకు స్థానిక సర్పంచ్ ఎన్నికల్లోఒటువేసి గెలిపిస్తే ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయితీని అభివృద్ధిచేస్తామనీ తెలిపారు.గత ఐదేళ్ళులో అమె చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కోసము వివరించారు. గతంలో ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయితీలోగల ఐదుగ్రామాలుకు అందరికీత్రాగునురు అందించాలనీ ద్యేయముతో 23లక్షలు వెచ్చించి బీచ్ రోడ్లులోబోరు, నీటికొళాయిలు, ట్యాంకులు విస్తరణ పరిచమని అన్నారు. కరోనా నేపధ్యంలో పారిశుధ్యం కోసము సర్పంచ్ గాఉన్నసమయంలో తమ సొంత నిధులు వెచ్చించి పనులు చేయించామన్నారు. ముత్యాలమ్మ పాలెం సముద్రతీరంలో శివుని విగ్రహము నిర్మాణ కొరకు ఒక లక్ష నలభై వేళ రూపాయాలు వెచ్చించి చేపట్టమన్నారు. అలాగే గ్రామ అదిదేవత ముత్యాలమ్మ పండుగ సమయంలో సర్పంచ్ సొంతనిదులు నుండి మందు గుండు సామాగ్రిమరియు లైటింగ్ కోసము పదహరు లక్షలు రూపా లుతో చేయించామన్నారు. అలాగే పదహేను సంవత్సరాలుగా ముత్యాలమ్మతల్లి పండుగప్రతిఏడాది ఘనంగా నిర్వహించేందుకు తమసొంత నిధులు ఖర్చు పెడతున్నామన్నారు. ఈ ఎన్నికల్లో గతంలో చేసిన అభివృద్ధిని చూసి తమను ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఓటర్లు అభ్యర్థించారు.

భీమునిపట్నం మండలంలో ముగిసిన నామినేషన్లు పర్వం

భీమునిపట్నం : భీమిలి మండలంలోని 15 గ్రామ పంచాయతీ లకు ఏర్పాటు చేసిన 4 నామినేషన్లు కేంద్రా లలో నామినేషన్లు పర్వం ముగిసింది. 15పంచాయతీ లకు సర్పంచ్ అభ్యర్థులు 73 మంది నామినేషన్లు వేయగా, వార్డు మెంబర్లు గా 447మంది నామినేషన్లు వేసినట్లు ఎంపిడిఓ పి.వెంకటరమణ తెలిపారు. అమనాం 5 గురు సర్పంచ్ పదవికి, 13మంది వార్డు మెంబర్ లు నామినేషన్లు వేసారు. అదేవిధంగా మజ్జి పేట 2-10, బోడమెట్ట పాలెం4-32, దాకమర్రి8-63, మూలకుద్ద 3-23, టి.నగరపాలెం 5-28, నారా యణ రాజుపేట 4-24, పెదనాగమయ్యపాలెం 4-48, తాళ్ళ వలస3-32, తాటితూరు 6-29, మజ్జివలస4-15, సింగన బంద5-18, లక్ష్మీపురం 7-20, అన్నవరం4-40, చిప్పాడ 9-52, పంచాయతీ లకు సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు గా నామినేషన్లు వేసినట్లు ఆయన అన్నారు.

ఘనంగా వాసవీమాత

ఆత్మార్పణ దినోత్సవం

భీమునిపట్నం: స్థానిక వాసవీ కన్యకా పర మేశ్వరి అమ్మవారి ద్దేవాలయం లో ఆత్మా ర్పణ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచి విశేషపూజలు,అభిషేకాలు, హోమం నిర్వహించారు. వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు బొండ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వాసవీ కామేశ్వరి మాత కాముకుడైన విష్ణువర్ధనుని కామతృష్ణను జయించడం కోసం ధర్మాన్ని ఆయుధంగా చేసుకొని ధర్మ రక్షణ కోసం వైశ్యజాతి జాగృతపరచి తనతో పాటు 102 మంది ఆర్య వైశ్య దంపతులను అగ్ని గుండంలోకి నడిపిం చిన రోజునీ చెప్పారు. మాఘ శుద్ధ విదియ రోజును ఆత్మార్పణ దినోత్సవంగా జరుపు కోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం గౌరవ అధ్యక్షులు పోలిశెట్టి వెంకట రమణ మూర్తి, గుగ్గిళ్ళ కృష్ణ శాస్త్రి (బాబీ), సబ్బి శెట్టి శ్రీను, కట్టమూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విజయభాను సంపాదకీయం

త'రంగరంగ' వైభవం.. రేడియో!

బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నడిపిన రేడియో ట్రాన్స్‌మీటర్‌ను లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ నుంచి వనపర్తి రాజారామేశ్వరరావు బొంబాయికి తెప్పించి పాగా పుల్లారెడ్డి కార్యాలయానికి ఇచ్చారు. ఈ ట్రాన్స్‌మీటర్ దక్కన్ రేడియో కంటే శక్తిమంతమైనది. ఫలితంగా భాగ్యనగర్ రేడియో ప్రసారాలు విజయవాడ, మద్రాసుకు కూడా వినబడేవి.

ఎంతకాలం జీవించామన్నది కాదు ప్రధానం, ఎలా వెలిగామన్నది కీలకం- అని బిగ్గరగా చప్పట్లు చరచాలనిపిస్తుంది భాగ్యనగర్ రేడియో స్మృతులను మరువేసుకుంటే! నేతాజీ సుభాష్ చంద్రబోస్ నడిపిన ఆజాద్ హింద్ రేడియో, రామ్‌మనోహర్ లోహియా నేతృత్వంలో సాగిన ఆజాద్ రేడియో వంటి ప్రతిష్ఠాత్మక చరిత్ర ఇక్కడ మన మదిలో మెదులుతుంది.

1942లో నేతాజీ తన రేడియో చానల్‌ను తొలుత జర్మనీ నుంచి, పిమ్మట సింగపూర్ నుంచి, తర్వాత రంగూన్ నుంచి నిర్వహించారు. ఇంగ్లీషు, హిందీ, తమిళం, బెంగాలీ, మరాఠీ, పంజాబీ, పుష్టో, ఉర్దూ భాషలలో ఈ రేడియో ప్రసారాలు సాగాయి. రామ్ మనోహర్ లోహియా అజ్ఞాత నేతృత్వంలో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో ఒక్కో రోజు ఒక్కో చోటు నుంచి ట్రాన్స్‌మీటర్లు మార్చుతూ చేసిన ప్రసారాలు కేవలం 78 రోజులే నడిచాయి. అయినా బ్రిటిష్ సామ్రాజ్యపు నీడలో వెలువడే అపసవ్య వార్తల వెల్లువలో ఈ రేడియో కేంద్రాలు చిరు దీపాలుగా వెలగడమే కాదు, చిరు ద్వీపాలుగా భాసించి స్వాతంత్ర్య కీలలను ప్రజ్వలింపజేశాయి.

ఈ రేడియో ప్రసారాలు ఏ రోజు మొదలయ్యాయో సమాచారం ప్రస్తుతం లభ్యం కాలేదు గానీ ప్రసారాలు ప్రతిరోజూ సాయం త్రం 7 నుంచి 8 గంటల దాకా తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్‌లో నడిచేవి. మొదట అరగంటలో మూడు భాషల్లో వార్తలు, పిమ్మట మూడు భాషల్లో ప్రసంగాలుండేవి.

బ్రిటిష్ ఇండియా కాలంలో మైసూర్, హైదరాబాద్, ఔరంగాబాద్ మొదలైన సంస్థానాలకు కూడా రేడియో కేంద్రాలుండేవి. ఇవి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించే రేడియో కేంద్రాలకు అదనం. ఈ రేడియో కేంద్రాలన్నీ ఇంగ్లీష్ వారి పాలనను సమర్థిస్తూ నడిచినవే! స్వాతంత్ర్య సమరం గురించి గానీ, ప్రజల ఇక్కట్ల గురించి గానీ ఈ కేంద్రాల ప్రసారాల్లో ఉండేవి కావు. కనుకనే ఆజాద్ హింద్ రేడియో, ఆజాద్ రేడియో వంటివి అవసరమైనాయి. ఇలా చరిత్రలో తళుక్కుమనే ప్రజా రేడియో కేంద్రాలు భాగ్యనగర్ రేడియోబీ ది వాయిస్ ఆఫ్ ఫ్రీడమ్ వంటివి. నైజాం పాలనకు వ్యతిరేకంగా, సంస్థానం సరిహద్దులో ఉండే కర్నూలు నుంచి 'భాగ్యనగర్' రేడియో నడవగాబీ గోవాలో పోర్చుగీసు పాలనకు వ్యతిరేకంగా గోవా సరిహద్దు అడవుల నుంచి 'ది వాయిస్ ఆఫ్ ఫ్రీడమ్' రేడియో ప్రసారాలు చేసింది. నిజానికి ఈ రేడియో కేంద్రాల ప్రసారాల గురించి, వాటి తీరుతెన్నుల గురించి చారిత్రక వివరాలు పెద్దగా లభ్యం కావడం లేదు.

వెల్దుర్తి మాణిక్యరావు తన పుస్తకం 'హైదరాబాదు సంస్థానంలో స్వాతంత్ర్యోద్యమం'లో ఇలా పేర్కొన్నారు- భాగ్యనగర్ రేడియో ప్రసారాల వల్ల హైదరాబాద్ రాష్ట్ర స్వాతంత్ర్య సమరానికి అనేక ప్రయోజనాలు కలిగాయి. మొదటి స్టేట్ కాంగ్రెస్ నాయకత్వాన జరుగుతున్న విముక్తి ఉద్యమం గురించి ప్రజల్లో విరివిగా ప్రచారం చేయగలిగారు. రజాకార్లు, మజ్లిస్ వారు, ముస్లిం కాందిశీకులు, మతోన్మాదులైన నిజాం పోలీసులు సైనికులు సంస్థానంలో ప్రజలపై జరిపే అత్యాచారాలను, దోపిడీలను, దురంతాలను బట్టబయలు చేసి వారి నిజస్వరూపాలను బహిర్గతం చేసే వీలు కలిగింది. సంస్థానంలో ఎటువంటి రాక్షసత్వం స్థైరవిహారం చేస్తూ ఉన్నదో అందరూ తెలుసుకోగలిగారు. స్టేట్ కాంగ్రెస్ కార్యకర్తలు నిజాం దుష్టశక్తులను ఎలా ఎదుర్కొంటున్నారో ప్రజలు తెలుసుకోవడానికీ, వారికి ధైర్యం, మనో నిబ్బరం కలిగించడానికీ ఈ రేడియో కేంద్రం ఎంతగానో ఉపకరించింది.

అదీ భాగ్యనగర్ రేడియో కీర్తి పుంజం. అయితే ఈ రేడియో వెనుక భాసించే సాహసి- పాగా పుల్లారెడ్డి (1919 మే 10- 2010 అక్టోబర్ 20). గద్వాల ప్రాంతం మనోపాడు మండలం జల్లాపూర్ గ్రామంలో జన్మించిన పుల్లారెడ్డి చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయారు. గద్వాల మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ సహాయంతో చదువుకున్నారు. 1947-48 కాలంలో హైదరాబాద్ సంస్థానం విముక్తం కావడానికి చేపట్టిన ఉద్యమంలో చాలా చురుకుగా పాల్గొన్నారు.

పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ పరిధి లో 96 వార్డు వైస్సార్సీపీ కార్యాలయంలో స్థానిక శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ ఆధ్వర్యం లో 4 వ విడిత పంచాయతీ మరియు జీవీఎంసి ఎన్నికలపై ముఖ్య నాయకులైన అనకాపల్లి పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు మరియు అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు శరగడం చినఅప్పలనాయుడు మరియు పెందుర్తి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి పాల్గొని ఎన్నికలపై సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే అధీప్‌రాజు ను ఘనంగా సత్కరించారు.

35వ వార్డులో గడప గడపకూ వైకాపా

పూర్ణామార్కెట్ : విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు లో ప్రజలేదేవుళ్ళు నేను నాయకుని కాదు మీ సేవకుడిని అంటు, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాల మేరకు కల్లు పాకులు ప్రాంతంలో గడపగడపకు వెళ్లి సమస్యలపై ఆయొక్క వీధిలోవున్నా ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకుంటూ, సమస్యలన్నీ వైఎస్ఆర్సిపి ద్వారానే పరిష్కారమవుతాయని తెలియపరుస్తూ అక్కడికక్కడే ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చొరవతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు కార్పొరేట్ అభ్యర్థి అలుపన కనకరెడ్డి సమస్యను పరిష్కారం చేస్తు అంతేకాక ప్రాంతములో నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న కాలవలు, యూజీడీ లీక్ ల వంటి సమస్యలను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ద్వారా సంబంధిత జీవీఎంసీ అధికారులతో పరిష్కారం చేస్తామని కనకరెడ్డి హామీ ఇచ్చారు.

ఈ యొక్క కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు. ఏ. ఆదివిష్ణురెడ్డి, ఎన్ కె యాసీన్. మహమ్మద్ అలీ, దుర్గాప్రసాద్, వినోద్, దుర్గ పార్వతి, తదితరులు పాల్గొన్నారు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయం కేంద్రం ఉపసంహరించుకోవాలి

గాజువాక / కంచరపాలెం : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని గ్రేటర్ విశాఖ 54 వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కార్తీక్ కుట్టా డిమాండ్ చేశారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష చేయుచున్న విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి 54 వ వార్డు కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్తీక్ కుట్టా మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ రంగ సంస్థ గానే ఉండాలని నినాదాలు చేసి కార్మికు లందరూ మద్దతు కోరడమైనది. విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మి వేయాలని కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలతో పాటు విశాఖపట్నం ప్రజలందరూ వ్యతిరేకిస్తున్న సంగతి ఉత్తరాంధ్రా ప్రజలు గమనించాలని కార్తీక్ కుట్టా అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సెక్రటరీ శేఖర్, పీవీ రమణ, ఆదినారాయణ మరియు టీడీపీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

30 కిలోల వెండి వేల 3.9 లక్షల నగదు స్వాధీనం

కంచరపాలెం : ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న 30 కిలోల వెండి వేల 3.9 లక్షల నగదు ను స్పెషల్ ఎన్ .ఫోర్స్ మెంట్ అదికారులు స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి విజయవాడకు వెళ్తున్నా ఒక బస్సు ను తాటిచెట్లపాలెం కూడలి వద్ద నిలిపిన ఎన్ .ఫోర్స్ మెంట్ అదికారులు తనిఖీలు చేపట్టారు. ఇద్దరు అనుమానితులను గుర్తించిన అదికారులు వారి బ్యాగులను తనిఖీ చేశారు. అందులో ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న 30 కిలోల వెండి 3 లక్షల నగదు ను స్వాదీనం చేసుకున్న అదికారులు అనుమానితులను ఇద్దరు వ్యక్తులు రేవూరి రవికుమార్ (48), ఇంద మూరి శ్రీనివాసులు (54) ఇరువురిని కంచరపాలెం పోలీసు లకు అప్పగించారు. ఈ విషమై కంచరపాలెం సి.ఐ కృష్ణరావు నేత్రుత్వంలో ఎస్ .ఐ లోకేష్ కేసు దర్యాప్తు చేపట్టారు. అనుమానితులను శనివారం తహశీల్దార్ ముందు హాజరు పరచ నున్నామని వెళ్లడించారు.

ఆలయ ముఖద్వారం ప్రారంభం

కంచరపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి అక్కయ్యపాలెం 42 వార్డు కూడలి వద్ద వెలసిన మూడు గుళ్లు శ్రీ భూలోకమాంబ,శ్రీ ముత్యమాంబ,శ్రీ కూంచమాంబ అమ్మవార్ల ముఖద్వారాన్ని వైసీపీ ఉత్తరనియోజకవర్గ సమన్వయ కర్త కె.కె రాజు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్,42వార్డు అభ్యర్థిని ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు,43 వార్డు అభ్యర్థిని పెద్దిశెట్టి ఉషశ్రీ,42వార్డు అధ్యక్షులు షైక్ జుబేర్, చలం, వేణు గోపాల్,రవి,ఫకీర్ నాయుడు,త్రినాథరావు, ఆలయ కమిటీ సభ్యులు,42వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ నందమూరి వెంకన్న దొర(రాజా) దంపతులకు అభినందనలు

- సర్పంచ్ నందమూరి. వెంకన్నదొర(రాజా) దంపతులను ను అభినందించిన బిఎంపి డబ్ల్యు ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పదిలం బెన్నబాబు

అన్నవరం.... తూ.గో. జిల్లా రౌతులపూడి మండలం పల్లపు చామవరం లో ఇటీవల జరిగిన పంచా యతీ ఎన్నికలలో 141 ఓట్లు మెజారిటీతో సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసు కున్న నందమూరి. వెంకన్నదొర (రాజా) దంపతులను ను బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పదిలం.బెన్నబాబు ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింహాద్రి.సూర్యనారాయణ మూర్తి(పెదబాబు) తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఎంపి ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పదిలం.బెన్నబాబు మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో తమ్ముడు నందమూరి వెంకన్నదొర(రాజా) సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ నందమూరి. వెంకన్నదొర (రాజా)మాట్లాడుతూ తనను సర్పంచిగా ఎన్నుకొన్న గ్రామ ప్రజలకు ఋణపడి ఉంటానని,గ్రామన్ని మండలంలో అన్ని గ్రామాల కన్నా ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని తెలిపారు.

తెలుగువారి మహావిష్ణువు శ్రీకాకుళేశ్వరస్వామి

ఆంధ్ర వల్లభుడు... ఆంధ్ర నాయకుడు... ఆంధ్ర మహా విష్ణువు... ఇంకా మరెన్నో పేర్లతో భక్తుల పూజలందు కుంటున్నాడు శ్రీకాకు ళేశ్వర స్వామి. కలియుగంలో పాపభారం తగ్గించేందుకు ఈ స్వామి ఆవిర్భవించాడని భక్తుల విశ్వాసం. కృష్ణాజిల్లాలోని ఈ క్షేత్రానికి చారిత్రకంగానూ పౌరాణికంగానూ ఎంతో ప్రాధాన్యముంది.శ్రీకాకుళేశ్వరస్వామి... కృష్ణా జిల్లా ఘంటసాల మండలంలోని శ్రీకాకుళం గ్రామంలో కొలువై ఉన్నాడు. ప్రసిద్ధి చెందిన 108 పుణ్యక్షేత్రాల్లో ఇది 57వదిగా చెబుతారు. శ్రీకాకుళంలో స్వామివారు స్వయంభువుగా వెలసి పాపాలను హరిస్తున్నాడని భక్తుల నమ్మిక. ఈ శ్రీకాకుళ క్షేత్రం సాక్షాత్తూ బ్రహ్మదేవుని ప్రయత్నం మేరకే ఉద్భవిం చిందని పురాణ కథనం. కలి యుగంలో రోజురోజుకీ పాపాలు పెరిగిపోతున్నాయని దేవత లంతా వ్యాకులత చెందారట. వాళ్లంతా చతుర్ముఖ బ్రహ్మతో సహా భూలోకానికి వచ్చి ఒక ప్రదేశంలో మహావిష్ణువు కోసం తపస్సు ప్రారంభించారు. ఆ తపస్సుకి మెచ్చి మహావిష్ణువు ప్రత్యక్షం కాగా... 'భూలోకంలో ఈ ప్రాంతంలోనే మీరు కొలువై ఉండి భక్తుల పాపాలను హరించాలని' వారు కోరారట. అందుకు నారాయ ణుడు సమ్మతించడంతో చతుర్ముఖ బ్రహ్మా స్వయంగా శ్రీమహా విష్ణువును అక్కడ ప్రతిష్ఠించాడట. బ్రహ్మకు ఆకులమైనందుకు కాకుళమని పేరు వచ్చిందనీ శ్రీహరి ఆచోటనే ప్రతిష్ఠితు డైనందుకు కాకుళేశ్వరుడిగా కీర్తినొందాడని పురాణ కథనం. ఉపనిషత్తుల ప్రకారం బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు వరుసగా సంస్కృత, ఆంధ్ర, ప్రాకృత భాషలు అత్యంత ప్రియమైనవి. ఆంధ్రభాషపై ప్రీతిగల మహావిష్ణువే శ్రీకాకుళంలో కొలువు దీరాడనీ పురాణోక్తి. ప్రాచీనకాలంలో ఇక్కడికి సమీపంలోనున్న నదీమార్గాన వ్యాపారాలు జరుగుతుండేవి. దారినపోయే నావి కులు ఈ ప్రాంతానికి వచ్చి స్వామిని దర్శించుకుని వెళ్లేవారట.

సంకీర్తన

వాళ్లంతా ఈ ప్రాంతాన్ని సిరికొలను, సిరికికొలను అని పిలిచేవారట. అదే కాలక్రమేణా శ్రీకాకుళంగా మారిందని చెబుతారు. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలోనే ఇక్కడ స్వామికి ఆలయం ఉండేదట. ఆపై ఇక్కడి స్వామి అదృశ్యమైపోయాడట. దాదాపు వెయ్యేళ్లపాటు ఎవ్వరికీ కనిపించలేదట. ఆ తరువాత కొన్నాళ్లకి... ఒరిస్సా పాలకుడైన అంగపాలుడి ప్రధానమంత్రి నరసింహవర్మ ఓసారి కాంచీపురానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో కృష్ణా తీరానున్న శ్రీకాకుళానికి వచ్చాడు. ఈ క్షేత్ర మహిమ తెలుసు కుని, అదృశ్యమైన విగ్రహం ఎక్కడుందో కనిపెట్టి పునఃప్రతిష్ఠ చేయాలని నిర్ణయించుకున్నాడట. దానికోసం ఎన్నో గ్రామాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడట. ఓరోజు రాత్రి స్వామి ఆయన కలలో కనిపించి వేమశర్మ అనే బ్రాహ్మణుడి ఇంటి ఆవరణలో ఉన్నా నని చెప్పాడట. వెంటనే నరసింహవర్మ ఆ ప్రాంతానికి వెళ్లి తవ్వ కాలు జరపగా విగ్రహం బయటపడింది. దాన్ని శ్రీకాకుళానికి తీసుకొచ్చి పునఃప్రతిష్ఠించినట్లు చెబుతారు.

పెదముషిడివాడ అభివృద్ధే నా ధ్యేయం

ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి పిల్లా కృష్ణకుమారి

పరవాడ : పెదముషిడివాడ అభివృద్ధే నా ధ్యేయమని పెద ముషిడివాడ సర్పంచ్ అభ్యర్థి పిల్లా కృష్ణకుమారి తెలిపారు. శుక్రవారము అమె గడపగడపకు వెళ్ళి మీ అమూల్యమైన ఓటువేసి మమ్మిల్లి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. గెలిస్తే గ్రామాన్ని ఏవిధంగా అభివృద్ధి చేస్తామో అనే దానిపై మ్యాన్ పేస్టోలో వివరించారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం లోనే కళ్యాణ మండపము నిర్మిస్తామని, గ్రామ పంచాయితీలో వివాహము జరిగితే పంచాయితీ కానుకగా ఐదువేలు రూపాయాలు అందిస్తామని, అన్ని దేవాలయాల అభివృద్ధి కార్యక్రం చేపడతా మన్నారు. పర్యా వరణాన్ని పరిరక్షించి పచ్చదనాన్ని పెంపొదిస్తా మన్నారు. పంచాయితీలో క్రీడస్తులు కోసము ఆటస్థలం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. పెదముషిడివాడ వారపు సంత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో గ్రంధాలయం ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాభివృద్ధే మా ధ్యేయంగా పనిచేస్తామని మీ అమూల్యమైన ఓటువేసి గెలిపించాలని పిల్లా కృష్ణకుమారి ఓటర్లను అభ్యర్థించారు.

జివిఎంసి గౌరవ్ హ్యూమన్ ఎక్సలెన్సి అవార్డ్ అందుకున్న సీతారాం

విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)అధికార యంత్రాంగం కరోనా కాలంలో ఫ్రంట్ లైన్ వారియర్ గా విశాఖ నగరంలో ఎనలేని సేవలు అందంచినందుకు గాను చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం కు ప్రతిష్టాకర 'గౌరవ్ ఎక్సలెన్స్ వైజాగ్ 2021అవార్డ్' ను ప్రదానం చేశారు.

శుక్రవారం నగరంలోని సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో జివిఎంసి యంత్రాంగం అంగరంగ వైభవంగా నిర్వహించిన అవార్డ్ ల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ,పర్యాటక శాఖామంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు,అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమరనాథ్, జీవీఎంసీ కమీషనర్ డాక్టర్ సృజన,మాజీ ఎమ్మెల్యే మల్ల విజయప్రసాద్,జీవీఎంసీ స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లు ప్రొఫెసర్ బాలమోహన్ దాస్,డాక్టర్ ఎస్.వి.ఆదినారాయణ రావు,ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు, షిరీన్ రెహ్మాన్, తదితరుల చేతుల మీదుగా సీతారాం ను ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రం అంద జేశారు. అనంతరం అవార్డ్ గ్రహీత గొండు సీతారాం మాట్లాడుతు జీవీఎంసీ అందించిన ఈ అవార్డ్ ను స్ఫూర్తిగా తీసుకొని గ్రేటర్ విశాఖ నగర వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరణ చేయడం దుర్మార్గం

- తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి

- జీవీఎంసీ 33వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి విల్లూరి తిరుమలాదేవి

విశాఖపట్నం : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరణ చెయ్యడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి,జీవీఎంసీ 33వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి విల్లూరి తిరుమలాదేవిలు దుయ్యబట్టారు.స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా మాజీ శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షకు మద్దతు తెలుపుతూ శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ,బీజేపీ లు కలిసి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడు తున్నాయన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణవల్ల లక్షలాది కుటుం బాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం లక్షల కోట్ల విలువైన భూములకోసమే ప్రయి వేటీకరణ పేరుతో డ్రామాలాడుతున్నారని విమర్శిం చారు. తెలుగు రాష్ట్ర లకు తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కును ఇష్టారీతిన దోచుకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిం చారు. పల్లా శ్రీనివాసరావు ఆమరణ దీక్ష చేపట్టి 4 రోజులు గడిచినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్పందన లేదని, పల్లాకు ఏదయినా జరిగితే తీవ్ర పరిణామాలుం టాయని ఘాటుగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయ కులు బోర తిరుమల్ రెడ్డి, శరగడం భాస్కర్, యశ్వంత్, గణేష్ ఎస్ మాధవి, మీనాక్షి, పి.మంగ రత్నం తదితరులు పాల్గొన్నారు.

పల్లా శ్రీనివాస్ ఆమరణ నిరాహారదీక్ష కు

ఒకటవ వార్డు టీడీపీ నాయకుల సంఘీభావం

భీమునిపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే దిశగా అడుగులు వేస్తోంది దీన్ని వెంటనే విరమించు కోవాలనీ రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష టిడిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేస్తూ విశాఖ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంగా ఈ దీక్షకు సంఘీ భావంగా శనివారం జీవీఎంసీ భీమిలి జోన్ ఒకటవ వార్డ్ టిడిపి అధ్యక్షుడు తమ్మిన సూరి బాబు ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కి సంఘీభావం తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫస్ట్ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి ని పిట్ట శ్రీదేవి, ఒకటవ వార్డు అధికార ప్రతినిధి, పిట్ట సురేష్, ఉపాధ్యక్షుడు కోసూరు రాంబాబు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిలకా నర్సింగ రావు సీనియర్ నాయకులు నరవ రామారావు ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుబ్బారావు యూత్ అధ్యక్షుడు సదానంద సీనియర్ నాయకులు పాటూరి శ్రీను జీవీఎంసీ ఫస్ట్ వార్డ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

38వవార్డు లో పర్యటించిన బెహరా వెంకటరత్నం

విశాఖపట్నం : శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాలమేరకు ప్రజాసమస్యలు తెలుసుకోవడానికి 38వార్డు పరిధిలోని బుక్కవీధి,బీచ్ రోడ్, బ్రహ్మం గారి వీధి, ఉల్లి పాయల వీధి తదితర ప్రాంతాలలో బెహరా వెంకట రత్నం పర్యటించారు.ఈ సందర్భంగా పలు సమస్య ల ను గుర్తించి పరిష్కారానికి వాసుపల్లి దృష్టి కి తీసుకు వెళ్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

తమ సమస్యలు తెలుసుకోవడానికి ఇంటి ఇంటికీ తిరుగుతున్న బెహరా వెంకటరత్నం కు ప్రజలు హారతులు లతో స్వాగతం పలికారు. వార్డ్ ప్రజల అభిమానానికి పులకించిన వెంకటరత్నం ప్రజా సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం అందుబాటులో ఉంటానని ప్రజాభిమానమే తనకు శ్రీరామరక్ష అన్నారు.ఈ పర్యటనలో బెహరా వెంకటరత్నం వెంట అనేక మంది మహిళకార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పూడిమడక సర్పంచ్, ఉప సర్పంచ్‌లను

సత్కరించిన వైసీపీ నాయకులు

అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైన పూడి మడక సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ, ఉప సర్పంచ్ గంగిరి లక్ష్మి రవి లను శనివారం గ్రామ సచివాలయంలో వైసిపి నాయకులు, గ్రామస్తులు శాలువా కప్పి పూలదండతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో...

వైసిపి నాయకులు చేపల శ్రీరాములు, వాసుపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటీసీ మేరుగు చినరాజులు, పోలవరపు పారునాయుడు, మేరుగు అప్పలనాయుడు , అర్ధాల రాము, ఉమ్మిడి జగన్, సూరాడ ధనరాజు, వార్డు మెంబర్లు తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలి

మధురవాడ : ట్రాఫిక్ నిబంధనలు అందరూ పాటించాలని పిఎం పాలెం ట్రాఫిక్ సిఐ టి. వి. విజయ్ కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం మరికవలస కూడలి లో ఆటో డ్రైవర్లు అలాగే ద్విచక్ర వాహన చోదకులతో ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు.అనంతరం సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారుడు తప్పని సరిగా హెల్మెట్ ను ధరించాలని, ఎక్కడపడితే అక్కడ ఆటోలను ఆపడంతో వచ్చివెళ్లేవారికి ఇబ్బందులు ఎదురవు తున్నాయి.

నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆటోలు ఆపుతూ, వాటి నిర్వహణపై శ్రద్ధ చూపా లన్నారు. చోదక అనుమతి పత్రం, ఏకరూప దుస్తులు ధరించడం తప్పనిసరని తేల్చి చెప్పారు. మద్యం తాగి ఆటో నడపడం, చర వాణి వినియోగించడం, పొగాకు ఉత్పత్తులను నోట్లో వేసుకుని ఉమ్మడం తగదన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎస్. సోమరాజు, నాగరాజు, రమణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

విశాఖపట్టణం : వన్ టౌన్ ప్రాంతంలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కన్యకాపమేశ్వరి దేవాలయం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి కళ్యాణ మండపం, వాసవి విజ్ఞాన మండలి, మరియు నగరంలో గల వివిధ వాసవి క్లబ్స్ ల యొక్క సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విశ్వగురువుగా విలసిల్లిన మన భారత భూమిపై జన్మించిన ఎందరో ఆదర్శమూర్తుల్లో ఒకరైన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి కాముకుడైన విష్ణువర్ధనుని కామతృష్ణను జయించటం కోసం ధర్మాన్ని ఆయుధంగా చేసుకుని ధర్మరక్షణ కోసం వైశ్యజాతిని జాగృతపరచి తనతో పాటు 102 ఆర్యవైశ్య దంపతులను అగ్నిగుండంలోకి 1011 సంవత్సరాల క్రితం నడిపించిన రోజైన విమాఘమాసం విధియ రోజునాడు అమ్మవారు శివైక్యం పొందిన రోజు ఆత్మార్పణ దినం గా వైశ్యులు జరపటం జరుగుతుందనిలి దేవాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్ మరియు దోమా వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో అమ్మ వారికి ప్రత్యేక క్షీరాభి షేకం, తదుపరి ఆలయం లో అమ్మవారిని ప్రత్యేక ఆత్మార్పణ అలంకరణ, అమ్మ వారికి స్వర్ణ పుష్ప పూజ, వాసవి హోమం, మహిళలచే సామూహిక సహస్రనామ పారాయణం, ఉత్సవ మూర్తికి భక్తు లచే స్వయంగా క్షీరాభి షేకం నిర్వహించినట్లు తెలి పారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సుమారు రెండు వందల మందికి నారాయణ సేవ (అన్న దానం) జరిగినట్లు తెలిపారు. రాత్రి 8 గంటలు దేవాల యంలో నిర్వహించిన మంగళహారతి, నీరాజన మంత్ర పుష్పం తో కార్యక్రమం పరి సమాప్తం అయింది.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మార్పణ అలంకరణలో దర్శనమిస్తున్న కన్యకాపమేశ్వరి అమ్మవారు

భక్తిభావంతో సమాజంలో మార్పు

సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ

అచ్యుతాపురం : భక్తిభావంతో మనిషితో పాటు సమాజంలో మార్పు వస్తుందని సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ అన్నారు. శని వారం పూడిమడక మార్కట్ వద్ద శ్రీ గంటా లమ్మ అమ్మవారు గుడి నిర్మాణానికి వారు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులు చేపల శ్రీరాములు, వాసుపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటీసీ మేరుగు చినరాజులు, పోలవరపు పారునాయుడు, ఉప సర్పంచ్ గంగిరి లక్ష్మి రవి, మేరుగు అప్పలనాయుడు, సూరాడ ధనరాజు, వార్డు మెంబర్లు చోడిపల్లి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

సర్పంచ్ కుమార్ రాజాకి సన్మానం

అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామ సర్పంచ్‌గా గెలిచిన శెట్టి బత్తుల కుమార్ రాజాకి పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ చెందిన వ్యాపారులు ఘనంగా సన్మానించారు ఈ సన్మానం కార్యక్రమంలో కొల్లు గణేష్, రాజు, కొండి శ్రీను తదితరులు పాల్గొన్నారు

4వ రోజు కు చేరుకున్న పల్లా ఆమరణ దీక్ష

విశాఖపట్నం : విశాఖ ఉక్కు పరిశ్రమ ను కొరియా దేశానికి చెందిన పోస్కో కంపెనీ కి దారాదత్తం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుటిల యత్నాలు ను అడ్డుకోవాలని శనివారం విశాఖ జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆమరణ దీక్ష 4వ రోజు కు చేరుకున్న రెండు ప్రభుత్వాల నుంచి ఏటువంటి స్పందన లేదు. శనివారం విశాఖ దక్షిణ నియోజకవర్గం నాయకులు పల్లా శ్రీనివాస్ రావు ఆమరణ దీక్షకు సంఘీభావం గా నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ శిబిరానికి టిడిపి నాయకులు భరత్ విచ్చేసి దీక్ష చేస్తున్నవారిని అభినందించి, వారికి మద్దతు తెలిపారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి నొడగాల కృష్ణ సంఘీభావం తెలిపారు. జేఏసీ చైర్మన్ నరసింగరావు వారి సంఘీభావం తెలిపారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గంట్ల శ్రీను బాబు సంఘీభావం తెలిపారు. ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు రమణి మద్దతు తెలిపారు. చైతన్య స్రవంతి అధ్యక్షురాలు శిరీన్ రహమాన్ సంఘీభావం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రహమాన్ సంఘీభావం తెలిపారు. అమరావతి రైతు సంఘం సభ్యులు అల్లూరి రఘునాథ రావు సంఘీభావం తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న వారి వివరాలు... వానపల్లి రవికుమార్, ఏలపు శ్రీనివాస్, పాడుగు కుమార్, బంటు పల్లి సూర్యనారాయణ, బంటుపల్లీ సత్యవతి, దాసన సత్యనారాయణ, వాసుపలి రాం కుమార్, నగమంత్రి ఝాన్సి రాణి, రాజు, పుక్కాలా రాజేశ్వరి, పంపాన రాజ్యలక్ష్మి, ఉత్తరం నియోజక వర్గం నాయకులు కోనేటి సురేష్,సనపల పాండురంగారావు, మన్నం లక్ష్మి పూజాదీక్షలో పాల్గొన్నారు. 31వవార్డ్ అధ్యక్షులు సారిపల్లి మహేష్, బోచా రాము,వీల్లూరి చక్రవర్తి, విల్లూరి తిరుమల దేవి, రమణ, తాతాజీ, పరదేశి యాదవ్, చిన్నా, కీర్తి ప్రసాద్, పుక్కాల అప్పన్న, అశోక్, మహేష్ దర్మేష్, తిలక్, కృష్ణ వేణి, శ్రీనివాస్, అల్లిపిల్లి జగ్గారావు సంఘీ భావం తెలిపారు.

పల్లా ఆమరణ నిరాహారదీక్ష కు మల్కాపురం నగరాల సంఘం సంఘీభావం



ములగాడ : స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన విశాఖ పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కు మల్కాపురం నగరాల సంఘం సంఘీభావం తెలిపింది. గాజువాక తేదేపా కార్యాలయంలో వద్ద ఆమ రణ నిరాహారదీక్ష చేస్తున్న పల్లా శ్రీనివాసరావును శనివారం కలిసి పూలమాలలు వేసి ఆయనకు మద్దతు పలికిన సంఘం ప్రతినిధులు మజ్జి రమేష్, మరుపల్లి నూకరాజు, సింగుపల్లి వెంకట రమణ మహేష్ లు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అయిన విశాఖను కాపాడేందుకు పల్లా శ్రీనివాసరావు చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష విజయవంతం కావాలని, కేంద్రం వెనక్కి తగ్గి స్టీల్ప్లాంట్ ను ప్రభుత్వ రంగ పరిశ్రమ గానే కొనసాగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

స్టీల్ప్లాంట్ కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన శ్రీనివాసరావు ను అభినందించి, మద్దతు తెలిపారు.

ప్రచారములో దూసుకుపోతున్న పల్లా నాగమణి

పరవాడ : స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ బలపరిచిన వైయస్ ఆర్ సిపి పెదముషిడివాడ సర్పంచ్ అభ్యర్థి పల్లా నాగమణి (కబడ్డీఅప్పారావు తల్లి)ప్రచారములో దూసుకుపోతున్నారు. అడుగుఅడుగునా గ్రామ ప్రజలు అభ్యర్థి నాగమణికి బ్రహ్మరథం పడు తున్నారు. స్థానిక ఎన్నికల్లోబాగంగాసర్పంచ్ అభ్యర్థి ఇంటింటికి వెళ్ళి ఓటర్లను తమకు ఓటు వేసిగెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాఅని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వము అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని కుల,మత,వర్గ,లింగ విచక్షీత లేకుండా మరియు రాజకీయాలుకుఅతీతింగా అందరికీ అందేలా కృషిచేస్తామనీ తెలిపారు.ఎవరికీ ఏకష్ట మొచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జివియంసి 20/ 29వ వార్డు శనివారం శ్రీరంగపురం లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాలు మేరకు... వార్డు సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం కోసం వార్డు వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణ రావు సమస్యలు తెలుసుకునే ప్రోగ్రాం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నాయకులు కండిపల్లి సతీష్ కుమార్, సారిపిల్లి వెంకటరమణ, చోలంగి శేఖర్, డోప్ప సూరిబాబు, బులెట్ రవి, కట్ట శ్రీను,సారిపిల్లి అప్పారావు,బి. గోవింద్, నాయుడు, మూర్తి, ఊటగెడ్డ వెంకటరావు, పల్లా రమణ, పాన్ షాప్ కనకరాజు, ఏ.న్.బీచ్ రాజు, బీచ్ రమణ, కట్ట శంకర్, కీలని వెంకటేష్, బొజ్జ రాజు, పల్లా రాధ, ఉమ మహేష్, పల్లా రాజు, గోలగని సతీష్, చిన్న, గౌతమ్, గోవింద్, వార్డ్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వార్డు సమస్యలు తెలుసుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యావేత్తల కోసం ఎడ్యుకేషన్ లీడర్స్ ప్రోగ్రామ్

విశాఖపట్నం : ప్రముఖ మేనేజ్‌మెంట్ స్కూళ్లలో ఒకటైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) కలకత్తా తన ఎడ్లీప్ ఎడ్యుకేషన్ లీడర్స్ ప్రోగ్రామ్ అనే సరికొత్త లీడర్ షిప్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యావేత్తల కోసం అందించడానికి ఇంటరాక్టివ్ ఆన్ సైట్ లెర్నింగ్ లో అగ్రగామిగా ఉన్న హ్యూస్ గ్లోబల్ ఎడ్యుకేషన్ను ఎంపిక చేసిందని ఆచార్య విపుల్ మాథూర్, ఆచార్య ప్రజ్ఞాన్ రాథ్ తెలిపారు. పాఠశాలల్లో నాయకత్వ నిర్మాణం, బలోపేతం చేయడంలో సహాయపడే ఔఔత్సాహిక స్కూల్ లీడర్లు, విద్యావేత్తలు, వ్యవ స్థాపకుల కోసం ఈ పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫి కేషన్ ప్రోగ్రామ్ ను రూపొం దించామన్నారు. ఐఐఎం కలత్తాలోని ప్రఖ్యాత ఫ్యాకల్టీ ద్వారా రూపొం దించబడిన ఈ కొత్త కోర్సులను హ్యూస్ ఇంటరాక్టివ్ ఆన్ సైట్ లెర్నింగ్ ప్లాట్ ఫామ్ ద్వారా డైరెక్ట్-టూ-డివైడ్ మోడ్ (డీటుడీ) రూపంలో దేశ వ్యాప్తంగా ఉన్న అభ్యాసకులకు అందించనున్నామన్నారు. అభ్యాసకులు ఎక్కడ ఉన్నారనే దానితో సంబంధం లేకుండా ఫ్యాకల్టీ సభ్యులతో వారికి ఆన్లైన్, ప్రత్యక్ష పరస్పరతను హ్యూస్ ప్లాట్ ఫామ్ అందిస్తుందని చెప్పారు.

జికె ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

విశాఖపట్నం : ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఆదివారం (14-02-2021) ఉదయం 7 గంట లకు జనసేన మరియు జికె ఫౌండేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఉచిత బి.పి మరియు షుగర్ పరీక్షల కు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తినట్లు జికె ఫౌండేషన్ చైర్మన్ గోపి కృష్ణ తెలిపారు. జీవీఎంసీ 33వ వార్డు పరిధి లోని కంటం వారి వీధి లో జికె ఫౌండేషన్ ప్రాంగణంలో ఈ పరీక్షలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని వార్డు ప్రజలందరూ వినియోగించు కోవాలని గోపికృష్ణ కోరారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యువత మానవహారం నిర్వహించారు. అనంతరం స్టీల్ కార్మికులు చేస్తున్న దీక్షలకు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ నగర అధ్యక్షులు కే మహేష్, నగర నాయకులు షణ్ముఖ, ప్రసన్న, రాజేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా సత్యదేవుని ప్రాకార సేవ

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారికి శనివారం ప్రాకార సేవ వేడుకగా జరిగింది. ఉదయం 10 గంట లకు శ్రీ స్వామి, అమ్మ వార్లను ప్రధాన రాజగోపురం వద్దకు తోడ్కొని వచ్చి,సర్వాంగ సుంద రంగా వివిధ సుగంధ భరిత పుష్పాలతో తీర్చి దిద్దిన వెండి తిరుచ్చిపై ఆశీనులు గావించి, భక్తుల గోవింద నామ స్మరణాలు, మేళతాళాల నడుమ శ్రీ స్వామి, అమ్మవార్లనుముమ్మారు ప్రధాన రాజగోపురం చుట్టూ ప్రదర్శన గావించారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఇంజనీరింగ్ విభాగం ఏఈవో దామెర కృష్ణారావు, సూపరిం టెండెంట్ లక్ష్మణస్వామి, దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడుతాం... ఉక్కుప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేస్తాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

గాజువాక: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటాన్ని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ మరింత తీవ్రతరం చేసింది. ఈ మేరకు శనివారం కూర్మన్నపాలెం కూడలిలోరెండో వరోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ప్లాంట్ లో పనిచేస్తున్న సీవోసిసిపివిభాగానికి చెందిన సుమారు 250మంది కార్మికులు రెండో రోజు రిలేనిరాహార దీక్షకు కూర్చు న్నారు. ఈ దీక్షలను టిడిపి నేత భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కుపరిరక్షణ పోరాట కమిటీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు. నష్టాలు వచ్చాయని పరిశ్రమలను తెగ నమ్మడం దారుణమన్నారు. పరిశ్రలమల ప్రైవేటీ కరణకు తాను వ్యతిరేకం కాదని అయితే ఎంతో మంది భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ప్లాంట్‌నే ఈ పరిస్థితుల్లో ప్రైవేటీకరణకు పూనుకోవడం సరికాద న్నారు. ప్రాణ త్యాగాలతో సాధించుకున్న ప్లాంటును. కార్మికుల ఐక్యతతోనే కాపాడుకోవాలని తెలిపారు. కార్మికులకు న్యాయం జరిగే వరకూ టిడిపి మద్దతు ఉంటుందన్నారు.విశాఖ జిల్లా ఎంపి ఎంవివి.సత్య నారాయణ మాట్లాడుతూ రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ను ప్రైవేటీకరించే ప్రతిపాదనను వెనక్కి తీసుకునేవిధంగా కార్యాచరణ ప్రారంభించాలని కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షాని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ఈ మేరకు వై ఎస్ ఆర్ సీపీ కి చెందిన 14 మంది ఎంపీలతో కలిసి న్యూ ఢిల్లీ లో అమిత్ షా ని కలిశామని వివరించారు. గడిచిన నాలుగేళ్లలో ఉత్తమ పనితీరును కనబర్చి ఉత్తమ కంపెనీల జాబితాలో చేరిన వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిలిచిందని, 2010 లో 'నవరత్న అవార్డ్ ని సాధించిందని వివరించారు. ఇదే క్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా దృష్టి లో మరిన్ని అంశాలు ఉంచామన్నారు. ఉద్యోగు లతో పాటు, 15 వేలకాంట్రాక్ట్ ఉద్యోగులు, పెద్ద మొత్తంలో కార్మికులు (స్కిల్డ్, అన్ స్కిల్డ్) మొత్తంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా 60 వేలమంది ఉపాధి పొందుతున్నారని కేంద్ర మంత్రులకు వివరించినట్లు తెలిపారు. ఒక్క నష్టాల బాటలో విశాఖ స్టీల్ ప్లాంట్ నడుస్తోందన్న విషయాన్ని పరిగణలోకితీసుకోకుండా విశాఖ వాసుల సెంటి మెంట్ గా ఈ విషయాన్ని గుర్తించి ప్రైవేటీకరణ నిర్ణ యాన్ని అమిత్ షాకు వెనక్కితీసుకోవాలని విన్నవిం చామని తెలిపారు. ప్రత్యేక గనులని స్టీల్ ప్లాంట్ కి కేటాయించాలని అభ్యర్థించినట్లు తెలిపారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ ఉక్కు

ప్రైవేటీకరణ అంశంపై ఎలాంటి ద్వంద వైఖరి అవలంబించకుండా ఒకే తాటిపై కార్మికులంతా ఐక్యంగా పోరాడాలన్నారు. రాజకీయాలకు అతీతంగా విశాఖప్రజల ఆత్మగౌరవ సమస్యగా దీన్ని పరిగణించి పోరాడాలన్నారు. జనసేనఅధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీ కరణ వ్యతిరేక పోరాటం కార్మికుల ఐక్యతను చాటు తోందన్నారు. రాష్ట్ర మహిళా మాజీ చైర్‌పర్సన్ నన్నపు నేని రాజకుమారి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు గంగారాం, మంత్రి రాజశేఖర్, డి. ఆదినారయణ, గంధం వెంకట్రావు, జె. సింహాచలం, కె. సత్యన్నారాయణతో పాటు అధికసంఖ్యలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు

చీడిగుమ్మలలో ఓటేసేందుకు బారులు తీరిన మహిళా ఓటర్లు

గొలుగొండ : గొలుగొండ మండలంలో పంచాయతీ ఎన్నికలు శనివారం ఉదయం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 27 పంచాయతీలకు మూడు పంచాయతీలు ఏకగ్రీవం కాగా 24 పంచాయతీలకు సంబంధించి 58 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 288 వార్డు మెంబర్లకు గాను 36 ఏకగ్రీవం కాగా 224 వార్డు మెంబర్లకు 492 మంది పోటీలో ఉన్నారు. ఓటర్లు ఉదయం 6.30 నుంచే ఓటేసేందుకు బారులు తీరారు. నర్సీపట్నం ఏఎస్పీ తుహిన్‌సిన్హా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అలాగే నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ మండలంలో పలు గ్రామాల్లో పర్యటిస్తూ పోలింగ్ సరళిపై ఆరా తీశారు.

పాకలపాడు పోలింగ్ కేంద్రం వద్ద ఏఎస్పీ తుహిన్‌సిన్హా

ఇటీవల పీఎంపాలెం ఆఖరి బస్‌స్టాప్ జివియంసి మైదానంలో జరిగిన నేషనల్ షోటాకాన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో చినవాల్తేరు కోటాక్ స్కూల్‌లో 3వ తరగతి చదువుతున్న మనోజ్ యాదవ్‌కు కాటాభిలో 10 సం॥ విభాగంలో రజిత పతకం సాధించినట్లు ఆంధ్రప్రదేశ్ బుడోకాన్ కరాటే అసోసియేషన్, బ్రూసీలీ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిన్నారావు తెలిపారు.

నేషనల్ షోటాకాన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కరాటే పోటీలలో ద్వితీయ బహుమతి పొందిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

చిన్నారి మనోజ్‌ను అభినందిస్తున్న సెంచూరియన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జిఎస్ఎన్.రాజు

మనోజ్‌ను అభినందిస్తున్న విజయభాను దినపత్రిక ఎండి బి.చంద్రశేఖర్

మనోజ్‌ను అభినందిస్తున్న త్రీ టౌన్ సిఐ కరణం ఈశ్వరరావు

రాష్ట్రవ్యాప్తంగా17.91లక్షల కార్డుదారులకు ఇంటి వద్దే రేషన్

29వేల 706 మెట్రిక్ టన్నుల సార్టెక్స్ బియ్యం పంపిణీ

గుడివాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)లు ఈ నెల 1వ తేదీ నుండి ప్రారంభించిన రేషన్ డోర్ డెలివరీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 17లక్షల 91వేల 496 మంది బియ్యం కార్డుదారులకు ఇంటి వద్దకే రేషన్‌ను అంద జేశారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలకే ఈ కార్యక్రమం పరిమిత మైంది. దీంతో 9,260 మొబైల్ వాహనాల్లో కేవలం 2,068 వాహనాల ద్వారా మాత్రమే కార్డుదారులకు నిత్యా వసర సరుకులను పంపిణీ చేస్తున్నారు.. ఇప్పటి వరకు బియ్యం కార్డుదారు లకు 29,706 మెట్రిక్ టన్నుల సార్టెక్స్ బియ్యం, 1,110 మెట్రిక్ టన్నుల కందిపప్పును సరఫరా చేశారు. శనివారం ఒక్క రోజే అనంతపురం జిల్లాలో 5,857 బియ్యం కార్డులకు, చిత్తూరు జిల్లాలో 3,287కార్డులకు, తూర్పుగోదావరి జిల్లాలో 6,134 కార్డులకు, గుంటూరు జిల్లాలో 8,469కార్డులకు, కడప జిల్లాలో 5,626 కార్డు లకు, కృష్ణజిల్లాలో 9,370 కార్డులకు, కర్నూలు జిల్లాలో 6,008 కార్డులకు, నెల్లూరు జిల్లాలో 4,660 కార్డులకు, ప్రకాశం జిల్లాలో 3,038 కార్డులకు, శ్రీకాకుళం జిల్లాలో 1,829 కార్డులకు, విశాఖపట్నం జిల్లాలో 9,045 కార్డులకు, విజయనగరం జిల్లాలో 2,626 కార్డులకు, పశ్చిమగోదావరి జిల్లాలో 3,993 కార్డులకు నిత్యావసరాలను అంద జేశారు. ఇదిలా ఉండగా డోర్ డెలివరీ విధానంలో కూడా పోర్టబులిటీని అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఇప్పటి వరకు అనంతపురం జిల్లాలో 2,920 కార్డు లకు, చిత్తూరు జిల్లాలో 2,310కార్డులకు, తూర్పు గోదావరి జిల్లాలో 894కార్డులకు, గుంటూరు జిల్లాలో 3,627 కార్డులకు, కడప జిల్లాలో 2,454 కార్డులకు, కృష్ణజిల్లాలో 5,583 కార్డులకు, కర్నూలు జిల్లాలో 3,344కార్డులకు, నెల్లూరు జిల్లాలో 3,209కార్డులకు, ప్రకా శం జిల్లాలో 1,515కార్డులకు, శ్రీకాకుళం జిల్లాలో 482కార్డులకు, విశాఖపట్నం జిల్లాలో 6,922కార్డులకు, విజయనగరం జిల్లాలో 1,603కార్డులకు, పశ్చిమగోదావరి జిల్లాలో 2,048కార్డులకు నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది.

రెండోవ వార్డు వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం : జివిఎంసి రెండోవ వార్డు తగరపువలసలో ఆదర్శ కాలనీ, టీచర్స్ కాలనీ నందు సీసీ కాలువలు, సీసీ రోడ్లు దాదాపుగా 37 లక్షలతో నిర్మించనున్న పనులకు రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం రెండోవ వార్డు వై సి పి కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. గత పాలకులు పట్టించుకోక పోవటంతో టీచర్స్ కాలనీ లో గత పది సంవత్సరాలు గా రోడ్లు లేక అవస్థలు పడ్డారని అన్నారు. మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవ తీసుకొని దాదాపుగా 40 లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగింద న్నారు. అనంతరం పలు పార్టీ ల నుంచి వైసీపీ లోకి చేరారు. వీరందరినీ మంత్రి పార్టీ కొండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ చేయని విధంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు చూసిన కార్యకర్తలు, నాయకులు వైసీపీ లోకి చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటి రెండు మూడు నాలుగు వార్డ్ ల కార్పొరేట్ అభ్యర్థులు వైసిపి నాయ కులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా జనసేన ధర్నా

గాజువాక: విశాఖ ఉక్కుకర్మాగారం ప్రైవేటీకరణ కు కేంద్రం తీసుకున్న నిర్ణయా నికి వ్యతిరేకంగా గాజువాక జనసేనపార్టీ ఆధ్వర్యంలో జనసైనికులు ధర్నా నిర్వహిం చారు. కూర్మన్న పాలెం కూడలిలో నిర్వహిం చిన ధర్నాలో పార్టీ నాయకులు సుందరపు విజయకుమార్, కోన తాతారావు లు మాట్లాడుతూ స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరిస్తే చూస్తూ ఊరుకోమని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. పోరాటంతో విశాఖ ఉక్కుకర్మాగారం ప్రైవేటీకరణ కు అడ్డుకట్ట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకు రాలు పసుపులేటి ఉషారాణి, 70వ వార్డ్ జనసేనపార్టీ మహిళా అధ్యక్షురాలు లంకల మురళీ దేవి, కరణం కనకరావు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెన్నైలో శాస్త్రోక్తంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన

- తమిళనాడు లో గుడికో గోమాత ప్రారంభం

- పద్మావతి అమ్మవారు దేశంలో పేదరికం పాగొట్టాలి : కంచి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి

టీ - నగర్ (చెన్నై) : చెన్నై మహానగరం లోని జి ఎన్ చెట్టి స్ట్రీట్ లో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి శనివారం ఉదయం శాస్త్రోక్తంగా శంఖుస్థాపన నిర్వహించారు. వేద పండితులు, అర్చకుల వేద మంత్రోచ్చారణ మధ్య కంచి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. టి. నగర్ లోని జి ఎన్ చెట్టి వీధిలో సినీనటి కుమారి కాంచన, వి గిరిజా పాండే, కెపి పాండే, పి.రవిభూషణ శర్మ రూ. 40 కోట్ల విలువ చేసే 34 సెంట్ల (6 గ్రౌండ్లు) భూమి టీటీడీకి దానంగా ఇచ్చారు. దాతల కోరిక మేరకు టీటీడీ ఇక్కడ శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేసింది. ఇందులోభాగంగా ఈ నెల 10 వ తేదీ విశ్వక్షేనారాధన, అంకురార్పణ నిర్వహించారు. 11, 12వ తేదీల్లో పంచసూక్త హోమం జరిపారు. శనివారం ఉదయం శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి ఆలయ నిర్మాణానికి వేద మంత్రాల నడుమ నవధాన్యాలు వేసి శంఖుస్థాపన చేశారు. అనంతరం పంచసూక్త హోమం పూర్ణాహుతిలో పాల్గొని, ఆలయ శంఖుస్థాపనకు సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరించారు. అంతకుముందు కంచి పీఠాధిపతి ఇదే ప్రాంగణంలో టీటీడీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గుడికో గోమాత కార్యక్రమాన్ని తమిళనాడులో ప్రారంభించారు. 8 గోవులు, 8 దూడలకు పూజలు చేసి, నూతన వస్త్ర ధారణ, హారతులు ఇచ్చి తమిళనాడు లోని 8 ఆలయాలకు గోవు, దూడలను అందించారు.

పేదరిక నిర్మూలన జరిగి, దేశానికి అష్టైశ్వర్యాలు ప్రసాదించాలి :

శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతిఅమ్మవారి కృపతో దేశంలో పేదరికం తొలగిపోయి, అందరికీ ఉపాధి లభించి, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కంచి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి అమ్మవారిని ప్రార్థించారు. అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన అనంతరం ఆయన భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. భూదానం, గోదానం, స్వర్ణ దానం వల్ల ఏడు జన్మల పుణ్యం లభిస్తుందన్నారు. చెన్నై మహానగరంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణం ద్వారా హిందూ ధర్మ ప్రచారం మరింతగా విస్తరిస్తుందని స్వామి చెప్పారు.టీటీడీ ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచారం బాగా జరుగుతోందని, గుడికో గోమాత లాంటి కార్యక్రమాలు ఇందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టీటీడీ ఈవో డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి దంపతులు, టీటీడీ పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులు, స్థానిక సలహా మండలి అధ్యక్షులు శేఖర్ రెడ్డి దంపతులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీటీడీ పాలకమండలి సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి, డాక్టర్ ముప్పవరపు నిశ్చిత, కుమారగురు, గోవిందహరి , భూమి దాతలు కుమారి కాంచన, వి.గిరిజా పాండే, కె పి పాండే, టీటీడీ సివి ఎస్వో గోపీనాథ్ జెట్టి, చీఫ్ ఇంజినీర్ రమేష్ రెడ్డి, ఎస్ఈ లు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తో పాటు స్థానిక సలహామండలి సభ్యులు పాల్గొన్నారు.

గోవా చీఫ్ సెక్రటరీ గీతం సందర్శన

విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంను గోవా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరిమళ్ రాయ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ గీతం విశ్వవిద్యాలయం దక్షిణ భారత దేశంలోని మూడు రాష్టలలో నిర్వహిస్తున్న కోర్సులను, జాతీయ స్థాన్న లో సాధించిన ర్యాంకులను వివరించారు. గీతం లో 17 దేశాలకు చెందిన విద్యార్థులు వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని, బోధనతో పాటు పరిశోధనలకు ప్రాధాన్యతను ఇస్తున్నామని వివరించారు.

ఈ సందర్భంగా గీతం ముద్రిస్తున్న గాంధీ జర్నల్ ప్రతిని అందజేశారు. గోవా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరిమళ్ రాయ్ ను గీతం వైస్ ఛాన్సలర్ ఫ్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్టార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ గీతం జ్ఞాపికతో సన్మానించారు.

అయోధ్య గుడికి రూ.1,511 కోట్ల విరాళాలు

అయోధ్య రామమందిర నిర్మాణానికి రూ.1,511కోట్ల విరాళాలు వచ్చినట్లు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి మహరాజ్ తెలిపారు. ఈ మొత్తం ఫిబ్రవరి 11 సాయంత్రం నాటికి అందినట్లు ఆయన వెల్లడించారు. మొదట ఈ ఆలయ నిర్మాణానికి రూ.1,100కోట్లకు పైగా ఖర్చవుతుందని ట్రస్ట్ అంచనా వేసింది. ఆలయ నిర్మాణం కోసం చుట్టుపక్కల ఉన్న భూమిని కూడా కొనడానికి ట్రస్ట్ ప్రయత్నిస్తోందని, అందుకే ఖర్చు ముందుగా అంచనా వేసిన దానికంటే ఎక్కువే కావచ్చన్నారు.

రామకథలతో విరాళాల సేకరణ

రామమందిర నిర్మాణం కోసం సూరత్‌కి చెందిన ఓ బాలిక రామకథలు పారాయణం చేస్తూ రూ.50లక్షలు సేకరించి ఔరా అనిపించింది. 6వ తరగతి చదువుతున్న భవిక రాజేశ్ మహేశ్వరి లాక్‌డౌన్ సమయంలో తన చదువుతో పాటు భగవద్గీతను అధ్యయనం చేసింది. రామాయణ పఠనంతో రాముడి గొప్పతనం గురించి తెలుసుకున్నానని.. ఆలయ నిర్మాణానికి తనవంతుగా 'రామకథలు' పారాయణం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. వేదికపై కూర్చుని భవిక చెప్పే రామకథలను వింటుంటే భక్తిపారవశ్యంలో మునిగిపోతామని భక్తులు చెబుతున్నారు.

త్వరలో ప్రధానిని కలుస్తాం

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీ కరణను నిలుపుదల చేస్తాం
- అవసరమైతే కార్మిక సంఘాలను, నేతలను ఢిల్లీ తీసుకువెళ్లి తేల్చుకుంటాం
- రిలే నిరాహార దీక్షలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

విశాఖపట్నం : త్వరలో భారత ప్రధాని అపాయింట్మెంట్ తీసుకుని ఆయన్ని కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను నిలుపుదలచేయమని కోరుతామని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు . స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన ఈమేరకు సంఘీభావం తెలిపారు . నేరుగా విశాఖ ఎయిర్పోర్ట్ నుంచి దీక్షా శిబిరానికి వెళ్లిన ఆయన వారితో మాట్లాడారు . ఢిల్లీ లో తక్కిన ఎంపీలతో కలిసి అమిత్ షా ,ధర్మేంద్ర ప్రధాన్ , నిర్మలాసీతారామన్ ని కలిసి వారి దృష్టిలో ఈ విషయాన్ని ఉంచామన్నారు . స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల హక్కు అన్న విషయాన్ని బల్ల గుద్ది చెప్పామన్నారు . ఈ క్రమంలో ప్రధానమంత్రిని కలిసేందుకు సన్నద్ధ మవుతున్నామని వారికి చెప్పారు .అవసరమైతే కార్మిక సంఘాల నేతలను ఢిల్లీ గడప తొక్కించి విశాఖ సెగ దేశ రాజధానికి తాకిస్తామన్నారు .

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన జేడీ లక్ష్మీనారాయణ

సరికొత్త కెటిఎం & హుసావర్నా షోరూం ప్రారంభం

విశాఖపట్నం : సరికొత్త కెటిఎం& హుసావర్నా మోటర్ సైకిల్స్ షోరూంను పంజాబ్ హోటల్ జంక్షన్, ఎన్‌హెచ్-5, మర్రిపాలెం రోడ్ పద్ద నేడు ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ షోరూంను ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆడారి వరుణ్ బజాజ్ సిఇఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, సరికొత్త కెటిఎం& హుసావర్నా మోటర్ సైకిల్స్ షోరూంను శుక్రవారం చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, నవతరం అత్యధికంగా అభిమానించే ఆకర్షణీయమైన కెటిఎం స్పోర్ట్స్ బైక్ లతో పాటు, సరికొత్త స్వీడిష్ బ్రాండ్ హుసావర్నా మోటర్ సైకిల్స్ అత్యుత్తమ సామర్థంతో, ఆకర్షణీమైన స్వీడిష్ లైఫ్ స్టైల్ డిజైన్ తో థ్రిల్లింగ్ రైడ్ అనుభూతిని అందిస్తాయని, 190లో దీని మొట్టమొదటి మోటర్ సైకిల్ విడుదల అయ్యిందని, 117 సం.లుగా ఇది ప్రజాదరణను పొందుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జి.ఎం.ప్రకాష్, వరుణ్ సిబ్బంది మరియు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి రూ.280 కోట్ల నిధుల ముంజూరుకు ఆమోదం

దిల్లీ: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీ (హెచ్ఎల్సీ) ఐదు రాష్ట్రాలకు జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి (ఎన్డీఆర్ఎఫ్) కింద అదనపు కేంద్ర సహాయాన్ని ఆమోదించింది. 2020లో వరదలు, తుఫాను, తెగులు దాడి వలన ప్రభావితమైన రాష్ట్రాలకు నిధుల విడుదలకు కేంద్రం ఆమోదం తెలిపింది. కాగా ఈ ఐదు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది.

జాతీయ విపత్తు ప్రమాద నిర్వహణ నిధి (ఎన్డీఆర్ఎంఎఫ్) నుంచి నాలుగు రాష్ట్రాలు, ఓ కేంద్రపాలిత ప్రాంతానికి రూ.3,113.05 కోట్ల అదనపు కేంద్ర సహాయాన్ని హెచ్ఎల్సీ ఆమోదించినట్లు కేంద్రం శనివారం ప్రకటన విడుదల చేసింది. నైరుతి రుతుపవనాల కారణంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు రూ.280.76 కోట్లు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఖరీఫ్‌లో తెగులు కారణంగా నష్టపోయిన మధ్యప్రదేశ్‌కు అత్యధికంగా రూ.1,280 కోట్లు కేటాయించింది. బిహార్‌కు రూ.1,255.27 కోట్ల ఇవ్వనుంది. ఈ ఏడాది నివర్, బురేవి తుపానుల బారినపడ్డ తమిళనాడుకు రూ.63.14 కోట్లు (నివర్), రూ.223.77 కోట్లు (బురేవి) కేటాయించింది. కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరికి రూ.9.91 కోట్లు ఇచ్చేందుకు ఆమోదించింది.

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు - పరిరక్షణ మన బాధ్యత

- నిర్వాసిత కుటుంబాల సమస్యలు కేంద్రప్రభత్వ దృష్టికి తీసుకువెళ్తా
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న నిరాహారదీక్ష కు శ్రీభరత్ సంఘీభావం

గాజువాక: కూర్మన్నపాలెం వద్ద విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణకు వ్యక్తితిరేకంగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న స్టీల్ ప్లాంట్ కార్మికులు, స్టీల్ ప్లాంట్ నిర్వాసిత కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ కు గీతం విద్యాసంస్థలు అధినేత,తెదేపా నాయకులు శ్రీభరత్ జీవీఎంసీ మాజీ చైర్మన్ లేళ్ళ కోటేశ్వరరావు మద్దతును తెలియజేశారు. శనివారం దీక్షలో పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఎప్పటికీ, ఎట్టిపరిషితులలో ప్రవేటి కరణ కానియ్యమని తెలిపారు.

నిర్వాసిత కుటుంబాలలో చదువుకోవడం కోసం ఇబ్బందులు పడుతున్నవరికి తమ గీతం విద్యాసంస్థలు ద్వారా సహాయ సహకారాలు అందిస్తాం అని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు, నిర్వాసిత కుటుంబాలకు అందుబాటులో అండగా ఉంటామని తెలిపారు. అంతే కాకుండా ఈ ఉద్యమం లో పాల్గొంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొడ్డు పైడిరాజు, విల్లా రాం మోహన్, సి హెచ్ శ్రీనివాస్, కర్రి ఈశ్వరరావు, బొడ్డ రమణ, వెంకట అప్పారావు,నూక రాజు, బొడ్డు శివ రాజేష్, 86 వ వార్డు టీడీపి నాయకులు,కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

అంతర్వేదిలో నూతన రథం సంప్రోక్షణకు హాజరైన విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహస్వామి వారు

కాకినాడలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహస్వామిని కలిసి ఆశీస్సులు అందుకున్న వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు.

జీవీఎంసీ గాంధీ బొమ్మ వద్ద తెలుగుదేశం పార్టీ తరపున స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేస్తున్న విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు మద్దతుగా విశాఖ నగర తెలుగుదేశం కార్యకర్తలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరాహార దీక్ష చేస్తున్నటువంటి కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఏపీలో కొత్తగా 54 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో 33,415 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 54 కేసులు నిర్ధారణ అయ్యాయి. కొవిడ్ వల్ల గడిచిన 24 గంటల్లో ఎవరూ ప్రాణాలు కోల్పోలేదు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 8,88,814కి చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 7,162కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో రాష్ట్రంలో 71 మంది పూర్తిగా కోలుకోగా.. ఇప్పటివరకు రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 8,80,855కి చేరింది.

14వ వార్డులో నార్త్ ఎక్సెన్షన్ ఈస్ట్ పార్క్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించండి - కె.కె రాజు

సీతమ్మధార :విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వార్డు సీతమ్మధార నార్త్ ఎక్సెన్షన్ ఈస్ట్ పార్క్ సంబంధించిన అభివృద్ధి పనులకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ విశాఖ నగరంలో ఈ పార్క్ ని ఒక మోడల్ పార్కుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి అని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది,14వార్డు అభ్యర్థి కఠారి అనిల్ కుమార్ రాజు,బాలాజీ, శివాజీ రాజు, జానకిరామరాజు, డి.యస్. వర్మ, హరివర్మ మరియు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com